



18 వ వసంతంలోకి


సిటీ దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





బుధవారం 19 మార్చి 2025 పేజీలు 9


పిల్లల అభ్యాసనకోసం వినియోగించిన సమయాన్ని

## ప్రతి రోజు సాయంత్రం ఇవ్వాలి

–జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃవిద్యలో వెనుకబడిన పిల్లల అభ్యాసనలో ఉపయోగపడే కృత్రిమ మేధస్సు ఏఐ ఏఎక్సెల్ అభ్యాసన తీరును ప్రతి రోజు పరిశీలించాలని,పిల్లలు విద్యపై పట్టు సాధించేలా మెరుగైన విద్యా బోధనను అందించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఉపాధ్యాయులను ఆదేశించారు. సోమవారం సికింద్రాబాద్ లాలాపేట్ ప్రభుత్వ పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఎఫ్.ఎల్.ఎన్.,ఎఐ,ఏఎక్స్ఎల్ ల్యాబ్‌ను పరిశీలించి, సి గ్రేడ్ విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌ద్వారా నేర్చుకుంటున్న కంప్యూటర్ విద్యను కలెక్టర్ పరిశీలించి సంబంధిత ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోజుకు 10 మంది విద్యార్థులకు 5 గంటలపాటు విద్యా బోధన జరగాలని, ఇప్పటివరకు ఎంత మంది విద్యార్థులకు తరగతులు నిర్వహించారని అడిగితెలుసుకున్నారు. కంప్యూటర్ గదిలో ప్రతి కంప్యూటర్ విద్ద విద్యార్థుల ఉపయోగార్థం ఇయర్ ఫోన్ తప్పక ఉండాలని,సత్వరమే ఏర్పాటుచేసి,నివేదికను అందజేయాలని సూచించారు. సి గ్రేడ్లలోగల 3వ తరగతి నుంచి 5వ తరగతిలోగల పిల్లలందరికి మెరుగైన సాంకేతిక బోధన ఒదించాలని,గ్రేడ్ల వారిగా తరగతులు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ. ఆర్. రోహిణి,డిప్యూటీ ఈ.ఓ.బాలు నాయక్,హెచ్.ఎం. ఈ. రమణమ్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికులు పదవీ విరమణ పొందినా

## మనశ్శాంతి కరువైంది

- రిటైర్ అయిన ఆర్టీసీ కార్మికులకు టి.బి.ఇ.ఎల్ బకాయిలు చెల్లించాలి
- ఈపీఎఫ్ఓకు డబ్బులు కట్టలేక హయ్యర్ పెన్షన్‌కు దూరమయ్యే ప్రమాదం ఉందంటున్న కార్మికులు
- 2017 వేతన సవరణ ఫిక్షేషన్ చేసి ఏరియర్స్ చెల్లించాలి
- ఆర్టీసీని ప్రభుత్వంలో విలీన ప్రక్రియ పూర్తి చేయాలి
- సిసిఎస్‌కు పాలకమండలి ఎన్నికలు నిర్వహించాలి
- పని గంటల భారంతో ప్రమాదాలకు గురవుతున్న కార్మికులపై యాజమాన్యం కఠిన వైఖరిని ఖండిస్తున్న కార్మిక సంఘాలు
- కార్మికుల సమస్యలు పరిష్కారం కానిచో త్వరలోనే ప్రత్యక్ష ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తాం : ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థగా విలీనం చేసినా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి 15 మాసాలు గడిచినా ఎటువంటి పురోగతి కనిపించకపోవడంతో కార్మికులలో అభ్రతాభావం కనబడుతుందని టీజీఎస్ ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ యు ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి వాపోయారు. దిల్ సుఖ్ నగర్ డిపో వద్ద మంగళవారం మోహన్ అధ్యక్షతన నిర్వహించిన గేట్ మీటింగ్ కు ప్రధాన కార్యదర్శి కె.రాజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వ నియంత పాలనతో విసిగిపోయిన ఆర్టీసీ కార్మికులు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో ప్రత్యేక పాత్ర ఉందన్నారు. మిగతా 2లో

## కళ్లను జాగ్రత్తగా కాపాడుకోవాలి

- కార్పొరేటర్ దేదీప్య విజయ్ పిలుపు
- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ



వెంగళరావునగర్, మేజర్న్యూస్: ప్రతి ఒక్కరూ తమ కళ్లను జాగ్రత్తగా కాపాడుకోవాలని వెంగళరావునగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ పిలుపునిచ్చారు. డివిజన్ పరిధిలోని జవహర్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు ఆమె మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన ఉచిత కళ్లద్దాలు పంపిణీ చేశారు. మిగతా 2లో

సీఎంసీ ఎన్‌క్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీలో...

## పర్యటించిన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదుబండ సీఎంసీ ఎన్క్లేవ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు మంగళవారం పీఏసీ,ఎమ్మెల్యే గాంధీ కాలనీలో పర్యటించారు.కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలో సీసీ రోడ్లు వేయాలని, డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపరచాలని కోరారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. త్వరలోనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని, కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని తెలిపారు.మంచి నీటి సరఫరా లో అంతరాయం లేకుండా మెరుగైన మంచినీటి సరఫరా చేయాలని, అవసరమున్న చోట మంచి నీటి సరఫరా సమయం పెంచాలని , తక్కువ ప్రెజర్ తో వచ్చే చోట తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ గారు జలమండలి అధికారులకు తెలియచేసారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని ఎమ్మెల్యే గాంధీ గారు అధికారులకు తెలియచేసారు . అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.కాలనీలో నిత్యం తిరుగుతున్న ట్యాంకర్ల వల్ల ఏర్పడిన ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తామని, రోడ్లపై నిలిపి కాలనీ వాసులకు, పాదచారులకు ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, రోడ్ల ను ఆక్రమించి కాలనీ వాసులకు ఇబ్బందులకు గురిచేయవద్దని, ఒక క్రమ పద్ధతిలో మంచి నీటి ట్యాంకర్ల ను నడపాలని ఎమ్మెల్యే గాంధీ సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మరబోయిన రాజు యాదవ్, మల్లేష్ యాదవ్, మహేష్ సీఎంసీ ఎన్క్లేవ్ కాలనీ వాసులు సాంబశివరావు, రామ్మోహన్, మురళి కృష్ణ, మూర్తి, శ్రీనివాస్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులు పదవీ విరమణ పొందినా మనశ్శాంతి కరువైంది



**మొదటిపేజీ తరువాయి...** కాంగ్రేస్ ప్రభుత్వం వచ్చి 15 నెలలు అయిన్నప్పటికీ కాంగ్రేస్ పార్టీ ఎన్నికల మేనిఫేస్టోలో పెట్టిన కార్మిక సంఘాల పునరుద్దరణ అంశాన్ని ఇప్పటి వరకు అమలు చేయక పోవడాన్ని కార్మికులు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. ఒక్కరుపాయి ఖర్చు లేని కార్మిక సంఘాలను వెంటనే పునరుద్దరించాలి,ఆర్టీసీనీ ప్రభుత్వంలో విలీనం ప్రక్రియ పూర్తి చేయాలి.ఆపాయింటెడ్ డే ప్రకటించాలి 2021వేతన సవరణ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఫిక్సేషన్ చేసి మాష్టర్ స్కేల్ అమలు చేయాలని వేతన సవరణ జాప్యం అవుతున్నందున %×=% ప్రకటించాలనే ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు. ముఖ్యంగా ఎప్రిల్ 2022 నుండి రిటైర్ అయిన కార్మికులు హైయ్యర్ ఫెన్షన్ గురించి ఈపీఎఫ్ఓ నుండి డిమాండ్ నోటీస్ వచ్చిన చాల మంది కార్మికులు డబ్బులు కట్టలేక పోవడం వలన జీవితాంతం నష్ట పోవలసిన పరిస్థతులలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్ అయిన వారికి టి.బి.ఇ.ఎల్ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించి వయసు మీద పడుతున్న వారిని ఆదుకునే హయ్యర్ పెన్షన్ ను పొందే విధంగా ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మరియు 1 ఏప్రియల్ 2017 నుండి ఎప్రిల్ 2024 వరకు రిటైర్ అయిన వారికి వెంటనే ఫిక్షేషన్ చేసి అరియర్స్ డబ్బులు చెల్లించాలనీ డిమాండ్ చేశారు. కారుణ్య నియామాకాల ద్వార రెగ్యులర్ ప్రాతిపాధికన ఉద్యోగాలు ఇవ్వాలి.కన్సాలిడేటెడ్ పై పనిచేస్తున్న అందరిని వెంటనే రెగ్యులర్ చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. 2019 సమ్మె కాలంలో పెట్టిన పోలీస్ కేసులను ఎత్తివేయాలి. 2017 వేతన సవరణ కు సంబందిచి అలవెన్స్ లను పెంచాలి,వేతన సవరణ అరియర్స్ లెక్కలు చేసి 5 సంవత్సరాల కాలపరితికి వడ్డితో సహా చెల్లించాలి. హైకోర్ట్ ఆదేశాల ప్రకారం ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలి.%జజూ% కు పాలక మండలి ఎన్నికలు నిర్వహించాలి .కార్మికుల పై పనిభారాలు తగ్గించాలి, మోటార్ వెహికల్ చట్టం ప్రకారం పనిగంటలను సవరించాలి. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ యాజమాన్యం ఆర్టీసీ కార్మకుల సమస్యలు పరిష్కరించనిచో విస్తృత స్తాయి జనరల్ బాడి మీటింగ్ లో ప్రత్యక్ష ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని ప్రకటించారు.ఈ సమావేశంలో మనోహార్ రాష్ట జాయింట్ సెక్రటరీ కె.టి.రెడ్డి రాష్ట ఆర్గనైజింగ్ సెక్రటరీ, సి.హెచ్.శ్రీనివాస్ రాజ్, ఉస్మాన్, ఎస్.యం.రెడ్డి, సి.హెచ్.అబ్బాస్,శ్రీలత,కవిత శరిత, సి.ఎస్.నారాయణ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కళ్లను జాగ్రత్తగా కాపాడుకోవాలి



**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా కార్పొరేటర్ దేదీప్య మాట్లాడుతూ నేటి సమాజంలో మారుతున్న జీవన శైలి వల్ల వయసుతో సంబంధం లేకుండా ఎంతో మంది కంటికి సంబంధించిన సమస్యలతో బాధపడుతున్నారన్నారు. నేటి విద్యార్థులే రేపటి భావి భారత విధాతలని, అందువల్ల వారు కంటి సమస్యలు లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. తగిన పౌష్టికాహారం, ఆకు కూరలు నిత్యం ఆహారంలో భాగంగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా 6వ తరగతి నుండి పదవ తరగతి వరకు మొత్తం 92 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఆమె ఉచితంగా కళ్లద్దాలు అందజేశారు. కార్యక్రమంలో ఎస్పీహెచ్ఓ డాక్టర్ విజయ నిర్మల, ఆర్‌బీఎస్‌కే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేశ్వరి, ఫార్మాసిస్ట్ దివ్య, ఆశా వర్కర్ ఐశ్వర్య, బీఆర్ఎస్ పార్టీ నేతలు విజయ్ ముదిరాజ్, శ్యాంరావు, ఆంజనేయులు యాదవ్, పవన్, అఫ్సర్, నర్సింహ్మా, బాలు రజక, సత్యనారాయణ, మహబూబ్, కుమార్, సమద్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నా : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

## అధికారులతో కలిసి శ్రీరామ్ నగర్ లో పర్యటించిన కార్పొరేటర్ రాగం

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.మంగళవారం శ్రీరామ్ నగర్ కాలనీలో ఫుడ్ స్టాల్స్, పిజి హాస్టల్ లలో వైద్యాధికారి ఎఎంఓహెచ్ డా. శ్రీకాంత్ రెడ్డితో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.అనంతరం డివిజన్ లోగల శ్రీరామ్ నగర్ బీ బ్లాక్, సీ బ్లాక్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కాలనీలో వైద్యాధికారి ఎఎంఓహెచ్ డా..శ్రీకాంత్ రెడ్డి , జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్, వాటర్ వర్క్స్ మేనేజర్ సందీప్ రెడ్డి, తదితర జిహెచ్ఎంసీ అధికారులతో కలిసి పాదయాత్ర చేపట్టారు. ముఖ్యంగా కాలనీలో రహదారులపై నీరు నిలువకుండా సరైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి మిగిలి ఉన్న రోడ్డు నిర్మాణం చేయాలని, కాలనీలో ఎత్తైన ప్రాంతాలకు మంచీనీరు లోప్రెషర్ సమస్య ఉందని, వంగిపోయిన విద్యుత్ స్తంభాలను ఆధునీకరించాలని వీధి దీపాల ఏర్పాటు రోడ్డు పక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను తరలించి కంచే ఏర్పాటు చేయడం, పారిశుధ్య నిర్వహణ వంటి సమస్యలు కార్పొరేటర్ గారి దృష్టికి కాలనీవాసులు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు అన్ని విభాగాల అధికారులతో చర్చించి సమస్యలను వెంటనే పరిక్షరించాలని అదేశించారు. కాలనీలలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిక్షరిస్తానని తెలిపారు. కాలనీల్లో నెలకొన్న సమస్యల పరిక్షరం కోసమే



కాలనీల్లో పాదయాత్ర చేస్తున్నానని తెలిపారు. అనంతరం స్థానికంగా ఉన్న పిజి హాస్టల్స్, సూపర్ మార్కెట్స్, రెస్టారెంట్స్ లను డా.శ్రీకాంత్ రెడ్డి తో, జిహెచ్ఎంసీ సంబంధిత వివిధ అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీలు చేశారు. హైజినిక్ పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ నగర్ బీ బ్లాక్ ప్రెసిడెంట్ జగన్ మోహన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్ రావు, సెక్రటరీ క్రాంతి కుమార్, గోపాల్ యాదవ్, సీ బ్లాక్ జనరల్ సెక్రటరీ రాజేందర్ గుప్తా, జైపాల్ రెడ్డి, పివిఎన్ చారీ, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ శివ కుమార్, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బి.జె.పి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులుగా వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి

## శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతనిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

## పార్టీ పటిష్టత కోసం ముందుకు సాగుతా : వనపల్లి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారతీయ జనతా పార్టీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులుగా వనస్థలిపురంనకు చెందిన పార్టీ సీనియర్ నాయకులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఎంపికయ్యారు. విధ్యార్ది దశ నుంచి ఆర్.ఎస్.ఎస భావాలతో దేశ భక్తి, జాతీయ వాదిగా క్రమ శిక్షణతో కూడిన బా.జ.పా కార్యకర్తగా ఎదిగిన వనపల్లి 1978లో ఆర్.ఎస్.ఎస కార్యకర్తగా, 1987 నుంచి పార్టీ ఆదేశాలనుసారం మూడు సార్లు కౌన్సిలర్‌గా ఎన్కిల్లో పోటీ చేయడంతో పాటు మలక్‌పేట అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి కన్వీనర్‌గా పని చేసి రాష్ట్ర కార్యదర్శి వరకు ఎదిగారు. క్రమశిక్షణ కల్గిన పార్టీ కార్యకర్తగా అధిష్టానం గుర్తించి వనపల్లి ని జిల్లా అధ్యక్షుడుగా నియమించడం పట్ల కార్యకర్తలు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తు శుభాకాంక్షలు తెలిపారు. వనస్థలిపురం ఎన్జీఓస్‌కాలనీలోని వనపల్లి ఇంటికి పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు చేరుకొని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానినరేంద్రమోడీ నాయకత్వంలో దేశంలో భారతీయ జనతా పార్టీ అభివృద్ధి సంక్షేమం కోసం ముందుకు సాగుతుందన్నారు. మోడీ నాయకత్వాన్ని ప్రజలు బలపరుస్తు ఎన్నిక ఏదైనా గెలుపు బిజెపిదే అన్న రీతిలో తీర్పు నిస్తున్నారని ఈ సందర్భంగా వనపల్లి తెలిపారు. అందుకు నిదర్శనం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కూడా రెండు ఎమ్మెల్సీలను ప్రజలు బిజెపి అభ్యర్దులను భారీ మెజారిటీతో గెలిపించడమేనన్నారు. రాబోయే రోజుల్లో రంగారెడ్డి జిల్లాలో పార్టీని మరింత పటిష్టం చేసి రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకువడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని ఈ సందర్భంగా వనపల్లి అభిప్రాయం వ్యక్తం చేశారు.

# బాలికలు తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలంటే అది విద్యాతోనే సాధ్యం-గ్రంథ పాలకురాలు పి.జి.వి.రాణి



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్ న్యూస్ఃసమాజంలో మంచి గుర్తింపు రావాలంటే,అది విద్యాతోనే సాధ్యం అవుతుందని, అందుకే ప్రతి బాలికలు తమ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకునేందుకు విద్యయే ఎంతో తోడ్పాటును ఇస్తుందని,అందుకు ప్రాథమిక దశనుంచే బాలికలు ఎంతో పట్టుదలతో చద వాలని రాష్ట్ర కేంద్ర గంథ్రాలయ సంస్థ ముఖ్య గ్రంథ పాలకురాలు పి.జి.వి.రాణి అన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్యలో ఎంతో ఆసరాగా నిలస్తున్న ముత్తూట్ ఫైనాన్స్ చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని ఆయన చెప్పారు. మంగళవారం ఆఫ్జల్‌గంజ్‌లోని రాష్ట్ర కేంద్ర గ్రంథాలయ సంస్థ ప్రాంగణంలో ముత్తూట్ ఫైనాన్స తెలంగాణ,ఆంద్రప్రదేశ్ జోన్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా హైదరాబాద్,రంగారెడ్డి,మల్కాజిగిరి-మేడ్చల్ జిల్లాలకు చెందిన 50 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న 8,9వ తరగతికి చెందిన ప్రతిభావంతులైన 100 మంది విద్యార్థులకు ఒక్కొరికి రూ. 3వేల చొప్పున నగదు పురస్కారంను అందజేసి అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను ఆధిరోహించాలన్నారు. ప్రతి ఒక్కరు ఇష్టంతో చదివితే, పరీక్షల్లో మంచి ఫలితాలను సాధిస్తారన్నారు. ముత్తూట్ ఫైనాన్స కార్పొరేట్ సోషల్ రెస్పా న్సిబులిటీ విభాగం మేనేజర్ వై. లక్ష్మినారాయణ ప్రసంగిస్తూ ముత్తూట్ ఫైనాన్స్ సంస్థ సామాజీక సేవా కార్యక్రమాల్లో ఏప్పటికి ముందుంటుందన్నారు. ఈ కార్య క్రమంలో రీజినల్ మేనేజర్ పి. అనుప్‌కుమార్,పి.బిందు, బాణాలరవి, కిరణ్‌రెడ్డి, పి.శ్రీనివాస్‌లతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ లోని కాలనీల సమస్యల పరిష్కారానికి కృషి : కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ లక్ష్మీ వెంకట నగర్, జనప్రియ వెస్ట్ సిటీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. దీనిపై కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ%ొ% లక్ష్మీ వెంకట నగర్, జనప్రియ వెస్ట్ సిటీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు కాలనీలలో పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై తమను కలవడం జరిగిందని, లక్ష్మీ వెంకట నగర్, జనప్రియ వెస్ట్ సిటీ కాలనీలలో మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ద్యేయంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ వెంకట నగర్ కాలనీ వాసులు శ్రీనివాసరావు, మోహన్, మోహన్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, శివ కోటేశ్వరరావు, జనప్రియ వేస్ట్ సిటీ అసోసియేషన్ సభ్యులు లక్ష్మణ్ ప్రసాద్, సత్యనారాయణ రెడ్డి, మోహన్ రెడ్డి, రామలింగం గౌడ్, మల్లికార్జున్, ఇమనియల్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



హయత్ నగర్, మేజర్ న్యూస్: మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మున్సిపాలిటీ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో 5 మంది సిఎంఆర్‌ఎఫ్ అబ్దిదారులకు రూ.1,59,000 విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తాజా మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, నల్లగంటి మల్లేష్, కోడి శ్రీనివాసులు, సంకోజు బ్రాహ్మం, గండూరి జనార్ధన్, భూతరాజుదశరథ, బెల్లంకొండ శేఖర్, ఐతరాజు మల్లేష్, బోడ వెంకటేశం, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్రి ఇండియా, ఐఐటిటి నిఫ్ ఐఐటీ తిరుపతిలో జియోస్పేషియల్ ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్



జూబ్లీహిల్స్,మేజర్ న్యూస్ : 2025 మార్చి 17న ఐఐటీ తిరుపతిలో ప్రధాన అతిథి ప్రొఫెసర్ అభయ్ కరండికర్ (డీఎస్టీ కార్యదర్శి), ప్రొఫెసర్ కె.ఎన్. సత్యనారాయణ (డైరెక్టర్, ఐఐటీ తిరుపతి), మరియు ఎస్రి ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అజేంద్ర కుమార్ సమక్షంలో కేంద్రాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సహకారం భూవ్యవస్థాపన, పట్టణ ప్రణాళిక, రవాణా, మరియు డ్రోన్ ఆధారిత జియోస్పేషియల్ అనలిటిక్స్‌లో కీలక అభివృద్ధులను సాధించడానికి దోహదపడగలదని భావిస్తున్నారు. ప్రొఫెసర్ అభయ్ కరండికర్ మాట్లాడుతూ, దేశంలో నైపుణ్యంగా ఉన్న జియోస్పేషియల్ వర్క్‌ఫోర్స్‌ను నిర్మించడానికి అకాడమియా మరియు పరిశ్రమ మధ్య సహకారాన్ని బలోపేతం చేయడం చాలా అవసరం. ఐఐటీ తిరుపతిలోని కేంద్రం వంటి కార్యక్రమాలు విద్యార్థులకు సరైన నైపుణ్యాలను అందించి మెరుగైన ఉద్యోగ అవకాశాలను కల్పించడమే కాకుండా, భౌగోళిక సమాచారాన్ని పొందటానికి మరియు దేశ సమస్యలను పరిష్కరించగల పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో వారికి సహాయపడతాయి" అని తెలిపారు.

ప్రొఫెసర్ కె.ఎన్. సత్యనారాయణ, "ఐఐటీ తిరుపతిలో ఈ కేంద్రాన్ని స్థాపించడంలో ఎస్రి ఇండియాతో సహకరించడంపై మాకు ఎంతో ఆనందం. ఈ భాగస్వామ్యం ద్వారా విద్యార్థులు, స్టార్టప్‌లు, నిపుణులు అత్యాధునిక జియోస్పేషియల్ టెక్నాలజీలకు ప్రాప్యత పొందగలరు, ఆవిష్కరణకు ప్రేరణనిచ్చి వాస్తవ ప్రపంచ సవాళ్లను ఎదుర్కొంటుంది. ప్రత్యేక శిక్షణ మరియు బలమైన పరిశ్రమ–అకాడమియా అనుసంధానాల ద్వారా, టెక్నాలజీ మరియు ఆర్థిక పురోగతికి తోడ్పడగల కొత్త తరానికి నైపుణ్యాలు అందించడమే మా లక్ష్యం" అని అన్నారు.

శ్రీ అజేంద్ర కుమార్, "కేంద్రం ద్వారా కొత్త తరంలోని జియోస్పేషియల్ నిపుణులను అభివృద్ధి చేయడం మా లక్ష్యం. ఉపగ్రహ, డ్రోన్ డేటా, %హా×/మీ% సమీకరణం, మరియు ఆధునిక విశ్లేషణలతో సహా జియోస్పేషియల్ టెక్నాలజీల పురోగతితో, ఈ కార్యక్రమం విద్యార్థులు మరియు నిపుణులకు అత్యాధునిక %+×హ% నైపుణ్యాలను అందించగలదు. ఈ నైపుణ్యాలు పరిశ్రమలలో ఆవిష్కరణలను నడిపించడమే కాకుండా విస్తృతమైన ఉద్యోగ అవకాశాలను అందిస్తాయి. నైపుణ్యంగా ఉన్న %షశీతీనటశీతీఎవ% నిర్మించడంలో ఇది కీలకమైన అడుగు" అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన పరిశ్రమ భాగస్వామ్యాలు, స్టార్టప్ అభివృద్ధి, మరియు ఆధునిక పరిశోధనలపై చర్చ జరిగింది. జియోస్పేషియల్ టెక్నాలజీలలో పనిచేస్తున్న స్టార్టప్‌లు తమ ఆవిష్కరణలను ప్రదర్శించాయి.

# బీసీల బడ్జెట్ పై కాంగ్రెస్ హామీలకు కట్టుబడి ఉండాలి

### నేషనల్ ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రామకృష్ణ విజ్ఞప్తి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల బడ్జెట్ కేటాయింపులపై హామీలకు కట్టుబడి ఉండాలని నేషనల్ ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఆయన మీడియాతో మాట్లాడారు. త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్లో బీసీలకు కనీసం రూ. 20 వేల కోట్లు మరియు గత సంవత్సరం తగ్గించిన రూ. 11 వేల కోట్లు కలిపి రూ. 31 కోట్ల నిధులను కేటాయించాలని కోరారు. బడ్జెట్లో బీసీల వాటా 27 శాతానికి తగ్గకుండా ఉండాలని అన్నారు. ఏపీ రాష్ట్రంలో బీసీలకు బడ్జెట్లో 15% నిధులు కేటాయించడం హర్షనీయమన్నారు. విద్య, వైద్యములకు కేటాయింపులు మేనిఫెస్టోలో ప్రతిపాదించినట్లు ఉండాలని వెల్లడించారు. గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన చెందారు. బీసీల 42 శాతం రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో ఆమోదించి దేశానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. దీనికి కృషి చేసిన రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గం, కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అఖిలపక్ష పార్టీలు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేందుకు గట్టి ప్రయత్నం చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీసీలకు 10 ఏళ్లలో కేటాయించిన నిధులను ఆధారాలతో కూడిన పత్రాన్ని సమావేశంలో ప్రదర్శించారు.

# సోషల్ రెస్పాన్సిబిలిటీ ని ప్రతిభింబిస్తున్న" ధర్మ యుగం" పాట ఆవిష్కరణ

- ఏస్ఫూర్తి విజేత పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ధర్మ యుగం పాట రూపకల్పన - ఏయాచత్వం రూపు మాపాలని ఉద్దేశంతో సందేశాత్మక పాట
- ఏబెగ్గర్స్, హెూం లెస్ పీపుల్ కోసం పని చేస్తున్న ఎన్జీవోస్, వివిధ రంగాల ప్రముఖులకు సన్మానం, అవార్డ్ ల తో సత్కారం

సోమాజిగూడ/మేజర్ న్యూస్: భిక్షాటన రహిత ప్రపంచాన్ని సాధించాలనే సందేశాన్ని తెలిపేలా ధర్మ యుగం పేరుతో సందేశాత్మక పాటను లాంచ్ చేశారు స్ఫూర్తి విజేత విద్యా సంస్థలు. హైద్రాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్స్ వేదికగా ధర్మ యుగం, హ్యూమానిటీ బెగ్గర్ ఫ్రీ సిటీ ట్యాగ్ లైన్ తో సాంగ్ ను ఎమ్మెల్యే ముక్య అతిథిగా ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి హజరై ప్రారంభించారు. ప్రముఖ తెలుగు మ్యూజిక్ డైరెక్టర్, సింగర్ వందే మాతరం శ్రీనివాస్ సామాజిక బాధ్యతను చాటుకునేందుకు ఈ పాటను రూపొందించారన్నారు విజేత సంస్థల చైర్మన్. ఈ పాట ద్వారా సమాజంలో అందరు కలిస్తేనే, బెగ్గర్ ఫ్రీ సిటీ గా మార్చవచ్చు అన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల సామాజిక బాధ్యత గా చేస్తున్న కృషి గుర్తిస్తూ అవార్డ్స్ తో సత్కరించారు. అనాధలకు లాస్ట్ రైట్స్ నిర్వహిస్తున్న ఎన్ జీవో, భిక్షాటన రూపు మాపేందుకు కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తున్న డాక్టర్స్ ను అవార్డులతో సన్మానించారు. బెగ్గర్ ఫ్రీ సొసైటీ క్రియేట్ చేసేందుకు విజేత పూర్వ విద్యార్థులు కలిసి సమాజంలో అవగాహన కల్పించడం సంతోషంగా ఉందన్నారు. సోషల్ రెస్పాన్సిబిలిటీ ని ప్రదర్శిస్తున్న ధర్మ యుగం పాట ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటోంది.ప్రస్తుతం ఉన్న కలియుగంలో ధర్మాన్ని రక్షించినప్పుడే ఆ ధర్మం మనలను రక్షిస్తుందనే సందేశంతో విజేత పూర్వ విద్యార్థులు, పలు ఎన్జీవో సంస్థల ప్రతినిధులు అన్నారు. నగరాల్లో వివిధ రకాల అసమానతలకు గురైన, ఆర్థిక అవసరాల కోసం అనాధలుగా మారి చిల్డ్రన్, హెూం లెస్ సీనియర్



సిటిజన్స్, ట్రాఫికింగ్ ద్వారా ఎందరో మహిళలు బిక్షాటన లోకి బలవంతంగా వస్తున్నారన్నారు. యాచకత్వంలో మగ్గిపోయే వారిని రక్షించేదుంకు ప్రభుత్వాలు, పోలీసులు, స్వచ్ఛంద సంస్థలు పని చేస్తున్నప్పటికి సమాజంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా ముందు వచ్చి..యాచకత్వంలోకి నెట్టబడుతున్న వారిని తమ వంతు సాయంతో రక్షించాలన్నారు. అప్పుడే పూర్తి స్థాయిలో బిచ్చం అడుగుకుని బతికేవాళ్లు, చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళను బలవంతగా బెగ్గర్ ఫ్రీ సిటీ ట్యాగ్ లైన్ తో సరికొత్త కాన్సెప్ట్ తో ప్రముఖ సింగర్, మ్యూజిక్ డైరెక్టర్ వందేమాతరం శ్రీనివాస్ సందేశాత్మక పాటను రూపొందించారు. ఈ పాటకు డైరెక్టర్ సుధీర్ వర్మ, ప్రొడ్యూసర్ బీహెచ్ . వీ. రామ కృష్ణ రాజు, పాటలో నటించిన నటుడు నంద కిషోర్ సాంగ్ లాంచ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బ్లాక్ బెల్ట్‌లో అవార్డు అందుకున్న చిన్నారి దాచెపల్లి త న్విత

### అవార్డు అందజేస్తు అభినందించిన సనీ నటుడు సుమన్



వనస్థలిపురం, మేజర్‌న్యూస్ః ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో నిర్వహించిన కరాటే పోటీలలో రెండవ తరగతి చదువుతున్నదాచెపల్లి తన్విత బ్లాక్ బెల్ట్ అవార్డు అందుకుంది. పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న సినీ నటుడు సుమన్ చిన్నారి తన్వితకు అవార్డును ప్రధానం చేస్తు అభినందించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ చిన్న తనంలోనే బ్లాక్ బెల్ట్ అవార్డు పొందడం గొప్ప విషయమని కొనియాడారు. పట్టుదలతో సాధిస్తే ఏదైనా సాద్యమేనని ప్రతి ఒక్కరు పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు.

# బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు హర్షణీయం



### బిసి నాయకులు లగ్గోని శ్రీధర్‌గౌడ్

వనస్థలిపురం,మేజర్ న్యూస్ఃతెలంగాణ రాష్ట్రంలో పకడ్బందీగా కుల గణన పూర్తి చేసి బిసిల జనాభా లెక్కను పక్కాగా తేల్చి బిసి కులాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం పట్ల బిసి నాయకులు లగ్గోని శ్రీధర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. బిసి ల కోటాకు చట్ట బద్ధత కల్పిస్తు రాష్ట్ర శాసనసభలో బిల్లును ఆమోదించడం పట్ల లగ్గోని హర్షం వ్యక్తం చేస్తు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. రిజర్వేషన్త ద్వారా వెనుకబడ్డ బిసిలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# కుటుంబవ్యవస్థ పటిష్టంగా ఉండాలి! ః అంజనీ కుమారి



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః భారతదేశం స్త్రీ స్వేచ్ఛగా బ్రతకడానికి కావాల్సినంత స్వేచ్ఛ ఇచ్చిందని, కానీ మహిళ స్వేచ్ఛగా జీవించలేకపోతుందని పివీపీ అంజనీకుమారి(సీఎస్‌సీ కోర్టు)పేర్కొన్నారు. శ్రీరాగరమ్య కల్చరల్ సోషల్ యాక్టివిటీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో 'వనితా నీకు వందనం'–మహిళాదినోత్సవాన్ని నిర్వహించారు. పీవీపీ అంజనీకుమారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహిళలు సాధిస్తున్న విజయాల వెనుక పురుషులు ఉంటున్నారని ఇది గొప్ప మార్పు అని అంజనీ కుమారి అన్నారు. వేషధారణ, ఆలోచనల్లో సమన్వయం లోపించడం,కుటుంబవ్యవస్థ బలంగా లేకపోవడం , ఆధునిక జీవన శైలి మనుషుల్ని ఎవరికి వారే ఒంటరిగా బ్రతికేలా మార్చేస్తున్నాయనిఆమె ఆవేదన వ్యక చేసారు. సరైన నిర్ణయాలు, ధృడ సంకల్పాలు,పొరపాట్లను గుర్తించడం,సరిదిద్దుకోవడం ఆలోచనల్లో మార్పులు గొప్పజీవితాన్ని ఇస్తాయన్నారు. టెక్నాలజీ పెరుగుతున్న నేపథ్యంలో మాదకద్రవ్యాలు, సెల్ ఫోన్‌కు ఎడిక్ట్ కావడం లాంటి సమస్యలు ఇబ్బందిపెడ్తున్నాయన్నారు ఢిల్లీనిర్భయ కేసు, శంషాబాద్ దుర్ఘటన, ఖమ్మంలోట్రైబల్ యువతిపై అత్యాచారం, ..ఘటనలు మావవీయతకు మచ్చలా ఉన్నాయన్నారు. మార్పుకోసం యువత ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో శంకరనారాయణ, రమ్య, తిరుపతి, కవి నారాయణ స్వామి, నాట్యగురువులు పాల్గొన్నారు. బాలల నృత్యాలు అలరించాయి.

# క్రియాశీలక రాజకీయాల్లోకి దేవేందర్ గౌడ్ రావాలి–గౌనికాడి



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః పూర్వ రాజ్యసభ సభ్యుడు, ఉమ్మడి ఏపీ మాజీ హోంశాఖామంత్రి ,బీసీ సాధికారత సంస్థ ఛైర్మెన్ తూళ్ళదేవేందర్ గౌడ్ 73వ జన్మదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. దేవేందర్‌గౌడ్ నివాసం తుక్కుగూడ గ్రామంలో దేవేందర్‌గౌడ్‌ను బీసీనేత గౌనికాడి యాదయ్య కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నేటి రాజకీయాల్లో దేవేందర్‌గౌడ్ అవసరం ఉందని, క్రియాశీలక రాజకీయాల్లోకి దేవేందర్‌గౌడ్ రావాలని గౌనికాడి ఆకాంక్షించారు.

### నేటి నుంచి వనస్థలిపురం ఫేస్ – 4 స్విమ్మింగ్ పూల్ అందుబాటులోకి

# కాలనీల వాసలు సద్వినియోగం చేసుకోవాలి

### బి.ఆర్.ఎస్ వనస్థలిపురం డివిజన్ అద్యక్షులు చింతల రవికుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని వనస్థలిపురం ఫేస్ –4 లో ఉన్న స్విమ్మింగ్ పూల్ గత చలికాలం దృష్ట్యా మూసి వేశారని, ప్రస్తుతం వేసవి కాలం ప్రారంభం అయిన దృష్ట్యా అట్టి స్విమ్మింగ్ పూల్‌ను ప్రారంభం చేయాలని కాలనీల వాసులు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే అధికారులకు ఫోన్ చేసి స్విమ్మింగ్ పూల్‌లో నీరు నింపి ప్రజలకు అందుబాబులోకి తీసుకురావాలని ఆదేశించారు. దానిలో భాగంగానే ఈనెల 19వ తేదీ బుధవారం ఉదయం నుండి స్విమ్మింగ్ పూల్ అందుబాటులోకి వస్తుందని కాలనీల వాసులు ఈ అవకాశాన్ని సద్దినియోగం చేసుకోవాలని బి.ఆర్.ఎస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్ తెలిపారు. స్విమ్మింగ్ పూల్‌లో స్విమ్మింగ్ కు వచ్చే వారు జిహె చ్ఎమ్‌సి ఆప్‌లో తగిన డబ్బులు చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు.

# విఎన్ఆర్ విజేఐటీలో సిన్టిలేషన్జ్ 25 వేడుక



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రగతినగర్లోని విఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రాంగణంలో "సిన్టిలేషన్జ్ 125" పేరిట రెండు రోజుల పాటు జరగనున్న వార్షిక సాంకృతికోత్సవం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు మంగళవారం "థీయరీ" బ్యాండ్ తమ సంగీత కార్యక్రమంతో ఆహూతులను విశేషంగా అలరించారు. కళాశాల విద్యార్థులు సాయి వల్లభ "తెలుగు ఇండియన్ ఐడల్" పోటీదారు. సాహితి అడపా స్టార్ మా "సూపర్ సింగర్" ఫైనలిస్ట్, హారికా సాయిమణి "పాడుతా తీయగా" పోటీదారు. తమ గానంతో వేల మంది ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ సాంస్కృతికోత్సవంలో భాగంగా వోగ్ వోయాజ్ పేరిట ఫ్యాషన్ వాక్ జరిగింది. కళాశాలకి చెందిన శాస్త్రీయనృత్య విద్యార్థి కూటామి "నృత్యతరంగ్" సభ్యులు తమ నాట్యంతో ప్రేక్షకులకు ఆనందాన్ని కలిగించగా "హైదరాబాద్ హాప్ కన్వెన్షన్" పేరిట నిర్వహించిన హిప్హాప్ డాన్స్ పోటీలో సిబిఐటి కళాశాలకి చెందిన విద్యార్థి కూటమి గెలుపొందినట్టు నిర్వాహకులు తెలిపారు. రెండవ రోజున సంప్రదాయ వస్త్రాలంకరణతో విద్యార్థినీవిద్యార్థులు కళాశాల అంతా కలియతిరుగుతూ సందడి చేయగా "కేరళ బ్యాండ్" సభ్యులు తమ సంప్రదాయ సంగీతంతో మరింత ఆకట్టుకున్నారు. విద్యార్థులందరూ రంగురంగుల







దుస్తుల్లో క్యాంపస్ కి కొత్త కళలు తీసుకొచ్చారు. సాంస్కృతికోత్సవంలో భాగంగా అధ్యాపకుల కోసం కళాశాల సంగీతకూటమి "క్రెసెండో" నిర్వహించిన అంత్యాక్షరి పోటీలో ఎలెక్ట్రానిక్స్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్ (ఈ ఐ ఈ) విభాగానికి చెందిన జట్టు గెలుపొందింది.

## ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షునిగా దోరేటి ఆనంద్ గుప్తా



చార్మినార్, మేజర్ న్యూస్:ఆర్యవైశ్య సంఘం ఉందా బజార్, దూద్ బోలిలో ఈరోజు జరిగిన సమావేశంలో నూతన అధ్యక్షునిగా దోరేటి ఆనంద్ గుప్తా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా బుస్సాసంతోష్, కోశాధికారిగా జావాజి గారి సీతారాం, అదనపు కార్యదర్శిగా గుండ్ల పల్లి సుధాకర్, ఉపాధ్యక్షులుగా మురారిశెట్టి నర్సింగ్ రావు, కార్యదర్శిగా బొల్లం నాగభూషణం కార్యవర్గ సభ్యులుగా కూన సుధాకర్, మా శెట్టి కిషోర్, లింగ వంశీకృష్ణ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులు కూన లక్ష్మీనారాయణ, ఇల్లందుల రమేష్, కందుకూరి శివకుమార్, సభ్యులు మానవి వీరేష్, అక్షంతలు, లవకుశ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల సత్వరపరిష్కారంకోసమే ప్రజావాణి కార్యక్రమం

**–జిల్లా అదనపు కలెక్టర్లు కదిరివన్ పలని–ముకుందరెడ్డి**



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కారం చేసేందుకే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్లు కదిరివన్ పలాని,డా. ముకుందరెడ్డిలు అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వారు ప్రజలనుంచి నేరుగా దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 69 దరఖాస్తులు అందాయని,అట్టి ఆర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. ఈ. వెంకటచారి,జిల్లా అధికారులు పవన్కుమార్,సుబ్రమణ్యం,సి.పి.ఓ. సురేందర్,రాజేందర్,శ్రీరామ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయనగర్లో స్వీటోన్ సంప్రదాయ రుచుల స్వీట్ షోరూమ్ ప్రారంభం

**▶▶ ఆత్మీయ అతిథిగా పాల్గొన్న స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్కుమార్ ▶▶ నాణ్యత, నమ్మకంతో మంచి వ్యాపారం**

**షోరూమ్ ప్రారంభోత్సవంలో కొలిశెట్టి సంజయ్ ▶▶ సంజయ్ని సత్కరించిన స్వీటోన్ యజమాని శంకర్ నారాయణ**



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం సచివాలయనగర్ కాలనీలో స్వీటోన్ సంప్రదాయ రుచుల స్వీట్ షో రూమ్ ప్రారంభోత్సవ వేడుకలలో స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్కుమార్ ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా షో రూమ్ యజమాని శంకర్ నారాయణ సంజయ్ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా కౌశిక్ క్యాటరర్స్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలో వేల శుభాకార్యాలకు పసందైన, రుచికరమైన వంటకాలతో మంచి పేరు తెచ్చుకున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం స్వీటోన్ సంప్రదాయ రుచికరమైన మిఠాయిలు వనస్థ

లిపురం పరిసర ప్రాంతాల ప్రజలకు అందించి గుడ్ విల్ సాధించాలని సంజయ్కుమార్ తెలిపారు. స్వీటోన్ యజమాని శంకర్ నారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం వనస్థలిపురం, చింతల్ ప్రాంతాలలో రెండు బ్రాంచ్లు ప్రారంభించామని, త్వరలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వివిధ ప్రాంతాలలో మరో 8 బ్రాంచ్లు ప్రారంభిస్తామని తెలిపారు. మంచి క్వాలిటీ, రిజనబుల్ రేట్లతో నాణ్యమైన మిఠాయిలు స్వీటోన్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. వనస్థలివాసులకు నాణ్యత, నమ్మకంతో కూడిన స్వచ్ఛమైన మిఠాయిలు అందించాలన్నదే స్వీటోన్ ముఖ్య ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోల్డెన్ ఫీట్ డెవలపర్స్ యం.డి లగ్గోని శ్రీ ధర్గౌడ్, వరుణ్ డెవలపర్స్ సి.యం.డి డా. రమేష్నాయుడు, ఎస్ఎస్ఆర్ ఫ్లవర్ డెకరేటర్స్ ప్రొప్రైటర్ భాస్కర్రావు, ఆరుణ్జోగి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యూనియన్ 27వ వార్షికోత్సవ సంబురాలు



ఎర్రగడ్డ..మేజర్ న్యూస్.. తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ 1535 యూనియన్ ఏర్పడి 27 యేండ్లు గడుస్తున్న సందర్భంగా యూనియన్ నాయకులు ఘనంగా సంబారాలను జరుపుకున్నారు. విద్యూత్ సౌధాలో మంగళవారం జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్ష్యులు సిర్రా ఆనంద్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి యూనియన్ నాయకులకు, విద్యూత్ శాఖ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనియన్ ఏర్పడ్డ నాటి నుండి కార్మికుల హక్కులు సాధించడం కోసం 1535 యూనియన్ ఎన్నో పోరాటాలు చేయడంతో పాటు సిబ్బంది సంక్షేమం మేరకు అవసరమైన కార్యచరణలు రూపొందించుకోవడం ఎంతో హర్షించ దగ్గ విషయం అని కొనియాడుతూ రాబోవు రోజులలో సైతం కార్మికుల హక్కుల సాదన కోసం ఇలానే ముందడుగులు వేయాలని కమిటీ సభ్యులకు ఆనంద్ సూచించారు. ఈ కార్యక్రమంలో 1535 యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష్యులు కళ్యెం శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బండారి నగేష్ , సభ్యులు చెన్నం శైలజ, కేబి. సలీం, దామెర శ్రీనివాస్, అబ్దుల్ ఖాదర్, సుమధురి, అనంత్ రెడ్డి, జాఫర్, ఎస్వీఆర్కే రాజు, అజీం తదితరులు పాల్గొన్నారు.

## సాహెబ్నగర్ కలాన్ సర్వే నెంబర్201/1 రిజిస్ట్రేషన్ సమస్యకు విముక్తి

**▶▶ యధావిధిగా రిజిస్ట్రేషన్లో చేసుకోవచ్చు : కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి**

**▶▶ ఎఫ్.ఆర్.ఓకు కార్పోరేటర్ కృతజ్ఞతలు**



వనస్థలిపురం,మేజర్న్యూస్ః బిఎన్రెడ్డినగర్ డివిన్ పరిధిలోని సాహెబ్నగర్ కలాన్ 201/1 సర్వే నెంబర్ లో రిజిస్ట్రేషన్లు నిలిపి వేయాలని ఫారెస్ట్ విభాగం నుంచి సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ కు ఉత్తరం రావడంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు నిలిపి వేశారు. దీంతో స్పందించిన స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి స్థానిక కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి గతంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్రెడ్డి ని కలిసి సమస్యను డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సుధాకర్రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. కాలనీల వాసులకు ఇబ్బందులు కలుగకుండా యధావిధిగా రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు ఎన్.ఓ.సి సర్టిఫికెట్ జారీ చేయాలని కోరారు. స్పందించిన డి.ఎఫ్.ఓ, ఎఫ్ఆర్ఓ రిజిస్ట్రేషన్లకు ఇబ్బందులు కలుగకుండా ఎన్.ఓ.సి సర్టిఫికెట్ జారీ చేశారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని యధావిధిగా రిజిస్ట్రేషన్లు జరుపుకేనేందుకు ఎన్.ఓ.సి సర్టిఫికెట్ జారీచేసినందుకు డి.ఎఫ్.ఓ, ఎఫ్.ఆర్.ఓ లకు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి కార్పోరేటర్ ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు పురుషోత్తమ్రెడ్డి, సుధాకర్రెడ్డి, ప్రదీప్రెడ్డి, రఘురామ్నేత, శ్రీధర్రావు, దన్రాజ్, రమణ, విష్ణువర్ధన్రెడ్డి, నవీన్, వికాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ మార్నింగ్ వాక్



హయత్ నగర్, మేజర్ న్యూస్: మార్నింగ్ మాస్ కార్యక్రమంలో భాగంగా మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహ రెడ్డి డివిజన్ లోని సరస్వతి నగర్ కాలనీ, హయత్ నగర్ శ్రీ కృష్ణ నగర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సరస్వతి నగర్ కాలనీలో నిర్మించిన భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ ల కొరకు త్రవ్విన సిసి రోడ్డును వేయకుండా ప్యాచ్ వర్క్ చేయకుండా వదిలిపెట్టిన జలమండలి అధికారులతో చర్చించి వెంటనే సమస్య పరిష్కరిస్తానని అన్నారు. అదేవిధంగా కాలనీలో మిగిలి ఉన్న సమస్యలను కృషి చేస్తానని అన్నారు. హయత్ నగర్ శివారు ప్రాంతంలో నూతనంగా ఏర్పాటైన కాలనీ శ్రీ కృష్ణ నగర్ లోని కొత్తగా నిర్మించుకుంటున్న ఇళ్లకు కరెంట్ ట్రాన్స్ఫార్మర్, స్ట్రీట్ లైట్లు మరియు నిర్మించుకున్న వీధులలో భూగర్భ డ్రైనేజీ, సి.సి రోడ్డును తొందర్లో అధికారులను పిలిపించి వారితో కలిసి పర్యటించి సమస్యలను వారికి తెలియజేసి ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘ అధ్యక్షులు, కాలనీ వాసులు మరియు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగ యువతకు ఒక వరం

## బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతిశ్రీకాంత్ గౌడ్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుద్యోగ యువతకు వినూత్న పథకాలు ప్రవేశపెట్టాలని చేస్తున్న కృషిలో భాగంగా "రాజీవ్ యువ వికాసం" అనే వినూత్న కార్యక్రమాన్ని. అమల్లోకి తెచ్చిందనీ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు.నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడానికి రాజీవ్ యువ వికాస్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. మంగళవారం టి పి సి సి ఓబీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌంటి విక్రమ్ యాదవ్, రాష్ట్ర కోఆర్డినేటర్ దేశ బోయిన రవికుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు నరేష్ లతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ పథకం కింద నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించడానికి బీసీ, ఎస్సీ, ఎస్టీ ,మైనారిటీ రుణం మంజూరు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు.ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, బ్యాంకు అకౌంట్ నెంబర్, పాస్పోర్ట్ ఫోటో మొబైల్ నెంబర్లు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది అని అన్నారు.రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం యువ వికాసానికి మార్చి 17 నుండి ఏప్రిల్ 4 వరకు దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని అన్నారు. ఏప్రిల్ 6 నుండి 30 వరకు లబ్ధిదారుల ఎంపిక యూనిట్ల కేటాయింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.క్యాటగిరి 1 లో లక్ష వరకు రుణం 80% రాయితీ ,క్యాటగిరి రెండు లో రెండు లక్షల వరకు సహాయం 70% రాయితీ ,మూడవ కేటగిరిలో మూడు లక్షల వరకు సహాయం 60 శాతం రాయితీ కల్పించడం జరుగుతుందని శ్రీకాంత్ అన్నారు .పాలన ప్రక్షాళన పారదర్శకత తమ ప్రభుత్వ లక్ష్యమని, అర్హులకే పథకాలు ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ఆరంభించడం జరిగిందని అన్నారు.గత ప్రభుత్వం యువతను పట్టించుకోకపోవడంతో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలకు అన్యాయం జరిగిందని, మరల నష్టం జరగకూడదని తమ ప్రభుత్వం 6000 కోట్ల ప్రణాళికతో రాజీవ్ యువ వికాస్ కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. రూ.50 వేల నుంచి 4 లక్షల వరకు రాజీవ్ యువ వికాసం రుణాలు అందజేయడం జరుగుతుందనీ చెప్పారు.రాజీవ్ యువ వికాసం పథకం కింద 50 వేల నుంచి నాలుగు లక్షల మంజూరు కి దరఖాస్తులు ప్రక్రియ ప్రారంభమైందని శ్రీకాంత్ అన్నారు.ఈ పథకం ద్వారా నియోజకవర్గానికి నాలుగు నుంచి ఐదు వేల మందికి ఉపాధి కలిగించే అవకాశం ఉందని అన్నారు.ఏప్రిల్ 4 వరకు ఆన్లైన్లో దరఖాస్తులు అప్లై చేసుకోవచ్చని ఏప్రిల్ 6 నుంచి 30 వరకు లబ్ధిదారుల ఎంపిక యూనిట్ల మందులు ఉంటుందని జూన్ 2న లబ్ధిదారుల జాబితా ప్రకటిస్తామని అన్నారు.నిజమైన నిరుద్యోగులకు ఈ పథకం అందాలనే లక్ష్యంతో ప్రజల పథకంగా దీనిని ముఖ్యమంత్రి పేర్కొన్నారని అన్నారు.ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూ నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించాలని ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.యువ వికాస పథకాన్ని ఉపయోగించుకుని యువత ఉపాధి కల్పించుకోవాలని ఈ సందర్భంగా శ్రీకాంత్ కోరారు

## మాలల చేతుల్లో, బీజేపీ రేవంత్ సర్కార్ కు గుణపాఠం తప్పదు

### డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు



హైదరాబాద్ : మేజర్ న్యూస్ :రిజర్వేషన్ లు తీసి వేసే ప్రయత్నంలో భాగంగా బీజేపీ పార్టీ ప్రత్యేకం పద్దతి ద్వారా, సుప్రీం కోర్టు తో 7 మంది జడ్జ్ ల ద్వారా, ఎస్సి వర్గీకరణను పంజాబ్ రాష్ట్ర కేంద్ర బిందువుగా ఎంచుకుని వెలువరించిన తీర్పు ను, మొదట పి వి రావ్ స్థాపించిన మాల మహానాడు వ్యతిరేకించిందని, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు, పబ్బతి శ్రీకృష్ణ గుర్తు చేసారు.మింట్ కాంపౌండ్ లొ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలొ ఆయన మాట్లాడుతూ, తెలంగాణా ప్రభుత్వం లొ కోన సాగుతున్న మాల ప్రజా ప్రతినిధులు వాళ్ళ పదవులకోసం మొత్తం దళిత జాతి ని మంద కృష్ణకు అమ్ముకున్నారని మేము ఆనాడే చెప్పామన్నారు. మాలల ఓట్లు చీలిపోకుండా ఉండటానికి, ఆత్మీయ సమ్మేళనాలు, బహిరంగ సభలతో మాలలను, అసెంబ్లీ లోపల, బైట వారు ఉద్దేశ పూర్వకంగా పరోక్షంగా జాతిని చంపేశారని, శ్రీకృష్ణ ఆవేదన వ్యక్తం చేసారు. ఈ చర్యలను మాల మహానాడు తీవ్రంగా వ్యతిరేకస్తున్నదన్నారు. అసెంబ్లీ లో ఎస్సి ల సమస్యలు, అభివృద్ధిని పక్కన పెట్టి, అత్యల్ప మైన మనువాద వర్గీకరణ ను ప్రవేశ పెట్టడం నేరమన్నారు. గతంలో ఆంధ్రప్రదేశ్ కు సుప్రీం కోర్టు కు మధ్య జరిగిన వాదనలు ఆనాటి తీర్పులు పక్కన పెట్టి కేవలం దక్షిణ రాష్ట్రాల్లో దళిత వర్గాలు అధికారం వైపు చూడకుండా ఉండటానికి మాత్రమే రేవంత్ ఈ విభజన రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి స్వయంగా మోడీ తనకు అన్న అనడం ద్వారా అర్థం బీజేపీ కనుసన్నాళ్ళో రిజర్వేషన్స్ ఎత్తువేసే కుట్రలో అగ్రకుల పార్టీ నాయకులు కలిసి పోతుంటే, అసెంబ్లీ లో మాలల కోసం మాట్లాడ వలసిన గొంతులు మూగబోయి, రేవంత్ కు భజన చేయడం భావ్యం కాదని. ఇందుకు తగిన మూల్యం రేవంత్ సర్కార్ కు మాలలు చెబుతారని. బీజేపీ పాలిత ప్రాంతాల్లో లేని ఎస్సి వర్గీకరణ కేవలం తెలుగు రాష్ట్రాల్లో జరగడం అనేది ముమ్మాటికీ మనువాదమే అవుతుందని పబ్బతి విమర్శించారు. ఇకనైనా రేవంత్ కు కొంతమంది నాయకులు వినతి పత్రాలు సమర్పించడం ద్వారా, తమకూ ఏదో ఒక ప్రభుత్వ పదవి వస్తుంద అనే కోణంలో ఉన్నారని ఏద్దేవా చేశారు. మీ వ్యక్తిగత స్వార్ధం కోసం జాతిని అమ్మవద్దని విజ్ఞప్తి చేస్తున్నట్టు పబ్బతి తెలిపారు.



తెలంగాణ శాసనసభలో బీసీ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందినందుకు తెలంగాణ రాష్ట్ర బీసీ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ ని కలిసి అభినందనలు తెలియజేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి. విజయ రెడ్డి తదితరులు. మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్

## రాక్ హిల్ కాలనీలో సమస్యలు పరిష్కరిస్తా

### -కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: రాక్ హిల్ కాలనీలోని సమస్యలన్ని దశల వారీగా పరిష్కరిస్తానని కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. మంగళవారం రాక్ హిల్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరి ష్కరించాలని ఆ కాలనీ వాసులు, కార్పొరేట ర్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కాలనీ ప్రెసిడెంట్ సాంబశివరా వు, వేణు, శ్రీనివాసులు, జగన్నాథం, నటరాజ్ లు మాట్లాడుతూ...తమ కాలనీ ఏర్పడి సంవత్సరాలు గడిచినా అధికారులు తమ కాలనీలో డ్రైనేజీ సౌకర్యం కల్పించలేదని తెలిపారు. ఇకనైనా డ్రైనేజీ నిర్మాణం చేపట్టా లని వారు కోరారు. తమ కాలనీలో సిసి రోడ్ల గుంతలపై ప్యాచ్ వర్క్ చేయించాలని, మంచి నీటి సరఫరా కూడా తగినంతగా రావ డం లేదని, ఇళ్లలో బోర్లు అన్ని ఎండిపోయా యని వివరించారు. ఇంకా రాక్ హిల్ కాలనీ, షఫీనగర్ రెండు కాలనీలు సంయుక్తంగా నిర్వహిస్తున్న శ్రీ సీతారాముల కల్యాణానికి ఏర్పాట్లు చేయాలని కోరారు. త్వరలో జరగ బోయే శ్రీరామనవమి ఉత్సవాల కోసం హనుమాన్ టెంపుల్ వద్ద భక్తులు వెళ్లడానికి మెట్లమార్గం ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరారు. దీనికి కార్పొరేటర్ సానుకూలంగా స్పందించారు

## ఘనంగా వెంకటేష్ యాదవ్ జన్మదిన వేడుక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షుడు టి. వెంకటేష్ యాదవ్ జన్మ దిన వేడుక సోమవారం ఘనంగా జరిగింది. మల్కాజిగిరి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కటింగ్ చేసి, ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బీ కే శ్రీనివాస్, గుండా నిరంజన్,వైనాల ప్రవీణ్, పీవీ సత్య నారాయణ, ఫరీద్, సిరిగిరి రాజు, యాదగిరి, జీవన్ రెడ్డి,ఎస్ ఆర్ ప్రసాద్, సంపత్ గౌడ్, లక్ష్మణ్, కొమురయ్య తదితరులు పాల్గొన్నా రు

## 2025 మహిళా సాధికారత అవార్డును సినీ హీరో సుమన్ చేతుల మీదుగా అందుకున్న ఉషా కిరణ్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : మహిళలు స్వతంత్రంగా ఎదగడం చాలా కష్టంతో కూడుకున్న సంకల్పమని, దానికి తోడు పురుషుల సహకారం తోడైతే ఎంతో ఎత్తుకు ఎదుగుతారని మహిళ సాధికారత అవార్డు –2025 గ్రహీత ఉషా కిరణ్ అన్నారు.తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ సౌజన్యంతో "యామిని స్టూడియోస్ ఫౌండేషన్" ఆధ్వర్యంలోడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం సాంస్కృతిక కార్యదర్శి కనకతార సారధ్యంలో "తెలంగాణ అంతర్జాతీయ మహిళా దినోత్సవ" వేడుకలలో విద్యా,సంక్షేమం, సమాజం, రాజకీయ రంగాలలో మహిళా సాధికారత అవార్డు– 2025 ను, రవీంద్రభారతిలో సినీ హీరో సుమన్ చేతుల మీదుగా గ్రహీత ఉషాకిరణ్ అందుకున్నారు. ఈ అవార్డు రావడం వల్ల తనకు సామాజిక బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఆధునికత ఎంత పెరిగిన మహిళల పట్ల వివక్ష నేటికీ తొలిగిపోలేదని వాపోయారు. 10 మంది పురుషుల శక్తి కంటే పదిమంది మహిళల శక్తి రెట్టింపని పేర్కొన్నారు. ఈ అవార్డు తనకు రావడానికి సహకరించిన యామిని స్టూడియో చైర్మన్ కనకతార కి, తనను సత్కరించడానికి అశేషంగా తరలివచ్చిన వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులకు, ఉపాధ్యాయులకు, మహిళలకు, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర మరియు జిల్లాల అధ్యక్షులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు, కృతజ్ఞతలు తెలిపారు.

## ఈనెల 27న కూకట్ పల్లి కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నిక



కూకట్ పల్లి కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం సోమవారం సాయంత్రం వాడి వేడిగా జరిగింది. బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తాండ్ర రమేష్ , ఉపాధ్యక్షులు నటరాజ్, కార్యదర్శి యాదయ్య, కోశాధికారి ఖలీల్ పాషా, మహిళా న్యాయవాద ప్రతినిధి సదాలక్ష్మి నేతృత్వంలో జరిగిన ఈ సమావేశానికి బార్ అసోసియేషన్ లో సభ్యులైన న్యాయవాదులందరూ వార్షిక సమావేశానికి హాజరయ్యారు. సందర్భంగా ఏడాది కాలంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలను, ఆదాయ వ్యయాలకులకు సంబంధించి ఆడిటింగ్ రిపోర్ట్ ను భార్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తాండ్ర రమేష్ కుమార్ కమిటీ సభ్యుల ముందు ఉంచారు. కాగా బార్ సోసియేషన్ మాజీ మాజీ అధ్యక్షులు అర్చనపల్లి ప్రకాష్ రావు, జి. శ్రీనివాస్ రెడ్డి , జాకీర్ హుస్సేన్, అఖిలేష , శేఖర్ బాబు తదితరులు కొత్త కోర్టు కాంప్లెక్స్ ప్రారంభం సందర్భంగా తలెత్తిన ఇబ్బందులు, నిర్వాణ లోపాల పై సభ్యులు ప్రశ్నించారు. లైబ్రరీ, క్యాంటీన్ సదుపాయాల కోసం ఇటీవల కేటాయించిన 500 గజాల స్థలం సరిపోదని దానిని 1000 గజాలు స్థలం పొందేలా మరోసారి హైకోర్టుకు ప్రతిపాదించాలని ప్రస్తుత కమిటీకి సూచించారు. కాగా బార్ అసోసియేషన్ కమిటీ లో 33% మహిళ రిజర్వేషన్ ఉండే విధంగా తీర్మానించాలని పలువురు మహిళా న్యాయవాద సభ్యులు ప్రతిపాదించారు. మాజీ అధ్యక్షులు వారికి మద్దతు పలికారు. దీనితో సమావేశం రసాభాసగా మారడంతో ఎటువంటి తీర్మానం లేకుండానే సమావేశం అర్ధాంతరంగా ముగిసింది. ఇదిలా ఉండగా ఈ నెల 27న కూకట్ పల్లి కోర్టు బార్ సోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక కోసం బార్ కౌన్సిల్ ఆదేశాల మేర కు మంగళవారం నోటిఫికేషన్ జారీ అయింది. దీంతో ఒక్కసారిగా కోర్టులో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. పలువురు న్యాయవాదులు బార్ కౌన్సిల్ అధ్యక్ష కార్యదర్శులతో పాటు ఇతర పదవులను దక్కించుకోవడానికి ఆశావాహులు తమ తమ వ్యూహాలకు పదును పెట్టారు. పెద్ద సంఖ్యలో ఆశావాహులు ఆయా పదవులకు పోటీ చేయడానికి ఆసక్తి చూపడంతో ఈసారి జరిగే ఎన్నికలపై విస్తృతమైన చర్చ జరుగుతుంది.

# ఎంత దారుణం

### - కబ్జా చేసిన స్థలంలో టీస్టాల్ - రోజుకు రూ.1500 వసూల్

### - జీహెచ్ఎంసీ తీరుపై మండిపడుతున్న ప్రజలు



హైదరాబాద్, మేజర్న్యూస్ః ప్రభుత్వ స్థలాన్ని ఓ ఇంటి యజమాని కబ్జా చేసిన ఉదంతం న్యూనల్లకుంట పరిధిలో వెలుగు చూసింది. నల్లకుంట రైల్వే ట్రాక్ పక్క కమాన్ దగ్గర ఫుట్ పాత్ మీద టీ స్టాల్ పెట్టి కిరాయికి ఇచ్చాడు. ఆ ఇంటి యజమాని అక్షరాల రోజుకు 1500 రూపాయలు, అంటే నెలకు 45000 కిరాయి తీసుకుంటున్నాడు. ఈ టీ స్టాల్ నడిపే అతని దగ్గర పెద్దమొత్తలంలో వసూల్ చేయడం ఎంత దారుణము. ఏదో ఒక రూ.200, 300 తీసుకుంటున్నాడటే సరే పోనీలే పేదవాడు బతుకు తున్నాడు కదా అనుకుంటాం. కానీ మరి ఇంత దారుణంగా దోచుకోవడంపట్ల స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సదరు ఇంటి ఓనరు వసూల్ చేయ డం కరెక్ట్ కాదని, అక్రమంగా కబ్జా చేసుకుని టీస్టాల్ను ఏర్పాటు చేసి కిరాయికి ఇచ్చుకుంటే జీహెచ్ఎంసీ అధికారులు చోద్యం చూస్తున్నారా అని ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా కూడా ఆ ఫుట్పాత్ మీద ఉన్న టీ స్టాల్ డబ్బాను తీసివేయాలని చెప్పి అధికారుల పత్రికా ముఖంగా తెలియజేస్తున్నారు. లేనిఎ ్క్షంలో జీహెచ్ఎంసీ కమిషనర్కు ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరి స్తున్ననారు.

# దేశానికి పేరు తెచ్చేలా క్రీడాకారులు తయారుకావాలి

- ఘనంగా ముగిసిన ఏఐవైఎఫ్ భగత్ సింగ్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ - సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభుడు ఈటీ నర్సింహా, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్




హైదరాబాద్, మేజర్ న్యూస్(సిటీ ప్రతినిధి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు అధిక ప్రాధాన్యత ,నిధులు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, ఏఐవైఎఫ్ రాష్ట్ర నిర్మాణ బాధ్యులు ఈటీ. నర్సింహా డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి ని పురస్కరించుకుని ఉస్మానియా విశ్వవిద్యాలయం లోని క్రికెట్ గ్రౌండ్ లో చివరి రోజు ఏర్పాటు చేసిన భగత్ సింగ్ మెమోరియల్ టోర్నమెంట్ కు వారు అతిధిగా హాజరయ్యారు. ఐదవ రోజు పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు కరచాలనం చేసి అభినందించారు.

ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాట్లాడుతూ, క్రీడలపై పాలకుల తీరు మారాలని అన్నారు. 140కోట్ల జనాభా ఉన్న మనదేశంలో అంతర్జాతీయ క్రీడల్లో మెడల్స్ సాధించడానికి నానా తంటాలు పడుతున్నామని, మనకన్నా చిన్న దేశాలు అంతర్జాతీయ క్రీడల్లో మెడల్స్ ను చాలా సాధారణంగా సాధిస్తున్నారని అన్నారు. దీనికి ప్రధాన కారణం ఆయా దేశాలు క్రీడలకు ప్రాధాన్యత మరియు అధిక నిధులు కేటాయించడమే అని వారు అన్నారు.కానీ మన దేశంలో క్రీడల్లో రాజకీయ జోక్యం, వివక్షత వంటి కారణాల వలన క్రీడలకు అన్యాయం జరుగుతుందన్నారు. క్రీడలను స్వతంత్రంగా నడిపించాలని వారు డిమాండ్ చేశారు.

అలాగే కాంగ్రెస్ పార్టీ నేత, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీ స్థాపన ద్వారా క్రీడలకు, క్రీడాకారులకు మరింత ప్రాధాన్యత ద్వారా ఒలింపిక్స్ లో పతకాల సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. భగత్ సింగ్ పేరిట క్రికెట్ నిర్వహించిన ఏఐవైఎఫ్ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ మాజీ జాయింట్ రిజిస్ట్రార్ ఎల్లేష్,






సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఎస్. బోస్, సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఛాయా దేవి, సక్రిభాయి, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యారా నరేష్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సత్య ప్రసాద్ ,ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్, ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీద్, కళ్యాణ్, అనిల్,హేమంత్, బాలు, విజయ్,మహేష్ పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన భగత్ సింగ్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో ఖైరతాబాద్ కు చెందిన ఏవి కళాశాల జట్టు విజేత కాగా, ఈసీఐఎల్ కు చెందిన వసుంధర జట్టు రన్నరప్ గా ఉన్నారు. విజేతలకు ట్రోఫీలు అందజేశారు.

## సునీతా వియమ్స్, భారీ విల్ మోర్ క్షేమంగా భూమి చేరాలి

అక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్ విద్యార్థుల ఫ్లెక్సీల ప్రదర్శన




హైదరాబాద్ / మేజర్ న్యూస్ : సునీతవిలి యమ్స్, భారీ విల్మోర్ క్షేమంగా భూమిని చేరుకోవాలని, అ క్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్, విద్యార్థులు,అధ్యాపకులు హృదయపూర్వకముగా స్వాగతిస్తున్నట్లు స్కూల్ కరస్పండెంట్, కట్టా ప్రభాకర్ వెల్లడించారు. 8 నెలల పాటు అంతరి క్షంలో చిక్కుకుపోయిన వారు సురక్షితంగా భూమికి చేరాలనే అద్భుత మైన బ్యానర్ ల ద్వారా ఆక్స్ఫర్డ్ గ్రామర్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించారు. సురక్షితంగా తిరిగి రావడానికి స్పేస్ ఎక్స్ చేసిన చారిత్రాత్మక ప్రయత్నాలను, విద్యార్థులు, ఆధ్యాపకులు ఈ అద్భుత అంతరిక్ష యాత్రను వీక్షించడానికి ఎదురుచూస్తున్నారన్నారు. వ్యోమగాముల పట్టుదలను, ధైర్యాన్ని వారు ప్రశంసించారు. స్పేస్ ఎక్స్ ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు అకుంఠిత ప్రయత్నాల వల్ల రెస్క్యూ నౌక వలన ఇది సాధ్యమైనదని కొనియా డారు. ఈ సందర్భంగా విద్యార్థులు అంతరిక్ష పరిశోధనల పురోగతి గురించి, శాస్త్ర,సాంకేతిక రంగాలను ఎంచుకోవడానికి ఇటువంటి సంఘటనలు వారిని ప్రేరేపించే విధంగా ఉన్నాయని ఆయన ఉత్సాహం వ్యక్తం చేశారు. యువ అభ్యాసకులలో అంతరిక్ష శాస్త్రం పట్ల ఉత్సుకతను పెంచడానికి ఈ పాఠశాల ఒక నిదర్శనంగా నిలిచిందని .ఆక్స్ఫర్డ్ గ్రామర్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన బ్యానర్లతో విద్యార్థుల తల్లిదండ్రులు సెల్ఫీలు దిగి వ్యోమగాములతో కలిసి ఉన్నట్లుగా అనుభూతులను పొందారని కట్టా ప్రభాకర్ పేర్కొన్నారు.

## చిత్రపురి హౌసింగ్ సొసైటీ కమిటీ అక్రమాలపై చార్జ్ షీట్ దాఖలు చేయడం హర్షనీయం

- చిత్రపురి సాధన సమితి అధ్యక్షులు కస్తూరి శ్రీనివాస్, ప్రజానాట్యమండలి సినిమా శాఖ కార్యదర్శి మద్దినేని రమేష్ లు హర్షం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :చిత్రపురి హౌసింగ్ సొసైటీ లో కమిటీ సభ్యులు చేసిన ఆర్థిక నేరాలు, అవకతవకలపై సైబరాబాద్ పోలీసులు ఎల్బీనగర్ కోర్టులో 12 సార్లు సీట్లు దాఖలు చేయడం అభినందనీయమని చిత్రపురి సాధన సమితి అధ్యక్షులు కస్తూరి శ్రీనివాస్ ప్రజానాట్యమండలి సినిమా శాఖ కార్యదర్శి మద్దినేని రమేష్ లు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఈ సందర్భంగా విడుదల చేసిన పత్రికా ప్రకటనలో..చిత్రపురిలో దాదాపుగా రూ.300 కోట్ల భూముల కుంభకోణం, ఫ్లాట్ల కుంభకోణం, 449 సభ్యత్వాల టాంపరింగ్, 189 మార్ఫింగ్ ఆలోట్మెంట్స్, ఫోటోలు లేని 220 సభ్యులు, 336 అక్రమ రిజిస్ట్రేషన్ లు జరిగినట్టుగా ప్రభుత్వమే ధ్రువీకరించిన నేపథ్యంలో ఆర్థిక నేరాల విభాగానికి ( ఎకనామిక్ ఆఫిన్స్ వింగ్ ) చెందిన సైబరాబాద్ పోలీసులు ఇప్పటికే 12 ఛార్జ్ షీట్ లు %బాదీ% నగర్ కోర్ట్ లో %జజ చీూ% / 1061/2025, 1060/25, 129 /25, 723/25, 712/25, 709/25 తదితర కేసులు నమోదు చేసి చిత్రపురి హౌసింగ్ సొసైటీ కమిటీ పై 12 కేసులు ఛార్జ్ షీట్ దాఖలు చేయడం అభినందనీయమన్నారు. బెయిల్ కండిషన్స్ దిక్కరణ విషయంలో సుప్రీం కోర్ట్ స్పెషల్ లీవ్ పిటిషన్ ని తిరస్కరించిన తర్వాత, ఇప్పటికే చిత్రపురి హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ కుమార్ గత 20 రోజుల నుండీ చర్లపల్లి జైలులో ఉన్నాడని తెలిపారు. ఈ సమయంలో మరో 12 కేసులు ఛార్జ్ షీట్ కావటం, చిత్రపురి అక్రమార్కులు చేసిన అన్నీ కుట్రలు వెలుగులోకి వస్తున్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి వల్లభనేని అనిల్ కుమార్ పై ఇంకా కఠిన చర్యలు తీసుకొని సినీరంగానికి చెందిన అర్హులైనవారికి ఫ్లాట్ లు ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేసారు.

## ల్యూమినస్ పవర్ టెక్నాలజీస్ రాజస్తాన్ రాయల్స్ ఇండియాలో సోలార్ ఎనర్జీ భాగస్వామ్యం




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్:ల్యూమినస్ పవర్ టెక్నాలజీస్, భారతదేశం యొక్క ప్రముఖ శక్తి పరిష్కార కంపెనీ, రాజస్తాన్ రాయల్స్‌తో తమ పవర్ పార్టనర్‌షిప్‌ను కొనసాగిస్తూ, భారతదేశ టి-20 ప్రీమియర్ లీగ్‌లో రాబోయే 18వ సీజన్ కోసం టైటిల్ భాగస్వామిగా ఉన్నారు. ఇది వారి స్థిరత్వం కోసం చేపడుతున్న ప్రయత్నాలను వేగవంతం చేస్తూ దేశవ్యాప్త సోలార్ స్వీకరణ కార్యక్రమాలను ప్రారంభించింది.ఈ కార్యక్రమంలో భాగంగా, రాజస్తాన్ రాయల్స్ ఆటగాళ్లు సంజు శాంసన్, నితీశ్ రాణా, తుషార్ దేశ్‌పాండే, అలాగే రాజస్తాన్ రాయల్స్ సీఈఓ జేక్ లష్ మెక్‌క్రమ్ ల్యూమినస్ నాయకత్వ బృందంలోని ప్రీతి బజాజ్, నీలిమా బుర్రా, అమిత్ శుక్లా, శిఖా గుప్తా ల్యూమినస్ యొక్క తాజా సౌర మరియు అధునాతన శక్తి పరిష్కారాలను ఆవిష్కరించారు.ఈ పరిష్కారాలు కంపెనీ దీర్ఘకాల లక్ష్యమైన శుభ్రమైన శక్తి ప్రత్యామ్నాయాలతో వినియోగదారులను శక్తివంతం చేయడాన్ని సాధించే దిశగా సాగుతున్నాయి.ఈ సందర్భంగా లుమినస్ పవర్ టెక్నాలజీస్ సీఈఓ, ఎండీ ప్రీతి బజాజ్ మాట్లాడుతూ భారతదేశంలో సౌర శక్తి రంగం ఒక కీలక మార్పు దశను ఎదుర్కొంటోంది. ఈ మార్పును వేగవంతం చేయడంలో లుమినస్ ముఖ్యమైన పాత్ర పోషించడానికి కట్టుబడి ఉంది. భవిష్యత్తు సౌరశక్తిదేనని మేము విశ్వసిస్తున్నాము, అందుకే ఆవిష్కరణాత్మక ఉత్పత్తులు, ప్రాముఖ్యమైన భాగస్వామ్యాల ద్వారా ఈ మార్పును నడిపించడంపై మేము దృష్టి పెట్టామని అన్నారు.లుమినస్ పవర్ టెక్నాలజీస్ చీఫ్ స్ట్రాటజిట్రాన్స్‌ఫార్మేషన్ %డ% మార్కెటింగ్ ఆఫీసర్ నీలిమ బుర్రా మాట్లాడుతూ, భారతదేశంలో క్రికెట్ కేవలం ఒక క్రీడ మాత్రమే కాదుఇది మిలియన్లను ఐక్యం చేసే ఆత్మీయత. రాజస్థాన్ రాయల్స్‌తో భాగస్వామ్యం చేయడం ద్వారా మేము మా సౌర శక్తి ఆవిష్కరణలను ప్రదర్శించడమే కాకుండా, స్థిరత్వానికి సంబంధించిన సందేశాన్ని ప్రోత్సహించే అవకాశం పొందుతున్నాము. సౌర శక్తి స్వీకరణలో లుమినస్ ముందంజలో ఉంది. బ్రాండ్ విద్యా కార్యక్రమాలు, నైపుణ్యాల అభివృద్ధి కార్యక్రమాల ద్వారా వినియోగదారులను చైతన్యవంతం చేయడంలో మేము ప్రధాన పాత్ర పోషిస్తున్నాము. భారతదేశ స్థిరమైన శక్తి భవిష్యత్తులో వినియోగదారులను చైతన్యవంతం చేయడమే మా లక్ష్యం," అని లుమినస్ పవర్ టెక్నాలజీస్ ఎనర్జీ సొల్యూషన్స్ బిజినెస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అమిత్ శుక్లా అన్నారు.ఈ భాగస్వామ్యంపై రాజస్థాన్ రాయల్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జేక్ లష్ మెక్రం మాట్లాడుతూ, "క్రికెట్ ఆట పరిమితులను దాటి ప్రాముఖ్యమైన మార్పును తీసుకురావగల శక్తిని కలిగి ఉంది. లుమినస్‌తో మా భాగస్వామ్యం కేవలం స్పాన్సర్‌షిప్‌కు పరిమితం కాకుండా, ఆవిష్కరణ మరియు స్థిరత్వాన్ని ఉపయోగించి మిలియన్లను ప్రేరేపించడం అనే లక్ష్యంతో ఉంది" అని పేర్కొన్నారు.

## రూ.1కే గ్రాము ఆర్గానిక్ ఐస్ క్రీమ్ అందించే కొత్త ఔట్ లెట్ ప్రారంభించిన ఐస్ బర్గ్

- ముఖ్య అతిథిగా హాజరైన మురళీ మోహన్
- కేపీహెచ్ బీలో నూతన స్టోర్ ఏర్పాటు



హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):మన దేశంలోనే మొట్ట మొదటి, ఏకైక ఆర్గానిక్ క్రీమరీ అయిన ఐస్‌బర్గ్ ఆర్గానిక్ ఐస్ క్రీమ్స్ తన సేవలను విస్తరించింది. సోమవారం హైదరాబాద్ లోని కేపీహెచ్ బీలో రెండో ఔట్ లెట్ ను గ్రాండ్ గా ఓపెన్ చేసింది. స్టోర్ ప్రారంభోత్సవానికి సినీ నటుడు, నిర్మాత, మాజీ ఎంపీ, జయభేరి గ్రూప్ ఛైర్మన్ మాగంటి మురళీ మోహన్..ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సీబీఐ మాజీ జేడీ వి.వి లక్ష్మీనారాయణ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఐస్‌బర్గ్ ఆర్గానిక్ ఐస్ క్రీమ్స్ ఫౌండర్ సుహాస్ తో పాటు పలువురు ప్రముఖులు ఓపెనింగ్ సెరిమొనీకి హాజరయ్యారు. ఐస్‌బర్గ్ ఆర్గానిక్ ఐస్‌క్రీమ్స్ 2013 నుంచి ఆర్గానిక్ ఐస్ క్రీం ఇండస్ట్రీలో అగ్రగామిగా ఉంది. 2018లో ఈ బ్రాండ్ పూర్తిగా ఆర్గానిక్ విధానంలోకి మళ్లింది. ఏ2 దేశీ ఆవు పాలు, ఆర్గానిక్ యెల్లో బటర్ తో పాటు సహజసిద్ధమైన తీపి పదార్థాలైన ధాగా మిశ్రీ, కొకనట్ షుగర్, బెల్లం వంటి వాటితో రుచికరమైన మనసుదోచే ట్రీట్ ను అందిస్తోంది. గోంధ్ గమ్ %డ% గ్వార్ గమ్ తో పేటెంట్ పొందిన ప్రిజర్వేటివ్-రహిత ఫార్ములాతో ఐస్ బర్గ్ ప్రతి స్కూప్ లో అత్యంత నాణ్యమైన, ఆరోగ్యకరమైన టేస్ట్ ను ఆస్వాదించొచ్చు. ఇక, కేపీహెచ్ బీలోని కొత్త ఔట్ లెట్ లో ఐస్‌బర్గ్.. ఒక రూపాయికే గ్రాము ఆర్గానిక్ ఐస్ క్రీమ్ ను అందిస్తోంది. హైదరాబాద్ లో ఇలాంటి కాన్సెప్ట్ ఇదే తొలిసారి కావడం విశేషం..! ప్రీమియం నట్స్, డీహైడ్రేటెడ్ ఫ్రూట్స్, ఆర్గానిక్ సిరప్ లతో పాటు 40కి పైగా ఆర్గానిక్ టాపింగ్స్ తో కస్టమర్లకు మధురానుభూతిని కలిగిస్తోంది ఈ ఔట్ లెట్..! డెత్ బై చాక్లెట్ సండేస్, ఆర్టిసానల్ ఐస్ క్రీం కేక్స్ వంటి సిగ్నేచర్ ఆఫర్ లు ఇప్పటికే హైదరాబాదీలను అమితంగా ఆకట్టుకున్నాయి.



ఈ సక్సెస్ ఇచ్చిన స్ఫూర్తితో ఐస్‌బర్గ్ ఆర్గానిక్ ఐస్ క్రీమ్స్... కేపీహెచ్ బీ, బేగంపేట ఔట్ లెట్స్ లో లగ్జరీ లాంజ్ కాన్సెప్ట్ తో డెజర్ట్ రుచుల అనుభూతిని మరింత మెరుగుపర్చేందుకు సిద్ధమైంది. దీనికి కేపీహెచ్ బీలోని కొత్త ఔట్ లెట్ వేదికగా మారింది. పూర్తి ప్రీమియం యాంబియన్స్ తో వరల్డ్ క్లాస్ ఆర్గానిక్ ట్రీట్స్ ను అందించేందుకు రెడీగా ఉంది. ఇక, వంద మందికి పైగా సేంద్రీయ రైతులతో ఐస్‌బర్గ్ ఆర్గానిక్ ఐస్ క్రీమ్స్ తో భాగస్వామి అయింది. వారు అందించే అత్యుత్తమ పదార్థాలను మాత్రమే సేకరిస్తోంది. దీనివల్ల ప్రతీ బైట్ లో నాణ్యతతో పాటు మంచి రుచిని పొందొచ్చు. కేపీహెచ్ బీలో కొత్త స్టోర్ ఐస్‌బర్గ్ ఆర్గానిక్ ఐస్ క్రీమ్స్ విస్తరణలో మరో ముందడుగుగా నిలిచింది. ఆర్గానిక్ ఎక్స్ లెన్స్ ఆవిష్కరణ, వృద్ధిలో కీలక మైలురాయిగా మారింది.

# సురవరం ప్రతాప రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం గా నామకరణం చేసినందుకు కృతజ్ఞతలు

- తెలంగాణ ప్రభుత్వానికి, మద్దతు ఇచ్చిన ప్రతిపక్షాలకు
- కృషి చేసిన కమ్యూనిస్టు నేత సురవరం సుధాకర్ రెడ్డి, సిపిఐ ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావులకు
- సురవరం ప్రతాపరెడ్డి సాహిత్య వైజయంతి ట్రస్ట్ అభివందనలు
- ప్రతాప రెడ్డి జయంతిని రాష్ట్ర ఉత్సవంగా నిర్వహించాలని, దాశరథి మాదిరిగా 'సురవరం ప్రతాప రెడ్డి పురస్కారాన్ని' ఇవ్వాలని విజ్ఞప్తి.



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :
తెలుగు సాహిత్య రంగంలో భావితరాలకు స్ఫూర్తిని ఇచ్చే విధంగా తెలుగు విశ్వవిద్యాలయానికి తెలంగాణ సుప్రసిద్ధ రచయిత, వైతాళికుడు "సురవరం ప్రతాప రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం"గా నామకరణం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, శాసనసభలో రాజకీయాలకు అతీతంగా మద్దతు ఇచ్చిన ప్రతిపక్ష రాజకీయ పార్టీలకు సురవరం ప్రతాప రెడ్డి సాహిత్య వైజయంతి ట్రస్ట్, తెలంగాణ సారస్వత పరిషత్, సురవరం కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. సురవరం ప్రతాప రెడ్డి సాహిత్య కృషిని గుర్తించాలనే ప్రజలందరి ఆకాంక్షలను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గుర్తించి, గౌరవించినందుకు ట్రస్ట్ అభినందనలు తెలియజేసింది. తెలుగు విశ్వవిద్యాలయానికి "సురవరం ప్రతాప రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం" గా నామకరణం చేసిన ప్రభుత్వం ప్రతి ఏడాది మే నెల 28వ తేదీన ప్రతాప రెడ్డి జయంతిని రాష్ట్ర ఉత్సవంగా నిర్వహించాలని, దాశరథి పేరుతో పురస్కారాన్ని అందజేస్తున్న మాదిరిగానే 'సురవరం ప్రతాపరెడ్డి పురస్కారాన్ని' కూడా ఇవ్వాలని ప్రభుత్వానికి ట్రస్ట్ విజ్ఞప్తి చేసింది. తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి పేరును పెట్టడం తెలంగాణ, తెలుగు భాష ఏకోన్ముకంగా మరింతగా వైభవోపేతం కావడానికి దోహదపడుతుందని ట్రస్ట్ పేర్కొన్నది. ఈ మేరకు బషీర్‌బాగ్, ప్రెస్ క్లబ్ లోని దేశోద్ధారక భవన్‌లో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో సురవరం ప్రతాపరెడ్డి సాహిత్య వైజయంతి ట్రస్ట్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, సంయుక్త కార్యదర్శి జె.చెన్నయ్య, ట్రస్టీలు సురవరం పుష్పలత, డాక్టర్ కృష్ణవర్ధన్ రెడ్డి, డాక్టర్ కొండా లక్ష్మీకాంత రెడ్డి, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియుడబ్ల్యుజె) అధ్యక్షులు కె.విరాహత్ అలీ, ట్రస్ట్ సభ్యులు, ప్రతాపరెడ్డి మనుమలు సురవరం అనిల్‌రెడ్డి, సురవరం కపిల్, సుధీర్ తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎల్లూరి శివారెడ్డి మాట్లాడుతూ... ప్రస్తుతం తెలుగు సాహత్య, జర్నలిజం రంగాలలో విశేష సేవలు అందిస్తున్న వారికి అందజేస్తున్న ఒక అవార్డుతో పాటు ఈ రంగాలలో అధ్యయనం చేస్తున్న ప్రతిభావంతులకు ఒక స్కాలర్‌షిప్‌ను "సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం" తరపున ఇవ్వాలని ట్రస్ట్ భావిస్తున్నదని, దీనిపై ట్రస్ట్ కమిటీ త్వరలోనే నిర్ణయం తీసుకుంటుందన్నారు. మరోవైపు కేంద్ర సాహిత్య అకాడమీ ఆదేశాల మేరకు సురవరం ప్రతాప రెడ్డి జీవితం, సాహిత్య కృషిపై 'సురవరం ప్రతాప రెడ్డి వాచకం" పుస్తకాన్ని తాను రచించానని, అది ప్రచురణ కావాల్సి ఉందని వెల్లడించారు. ప్రతాప రెడ్డి రంచించిన 'ఆంధ్రుల సాంఘీక చరిత్ర'కు ప్రత్యామ్నాయ రచనలు నేటికీ లేవన్నారు. పుష్పలత మాట్లాడుతూ.. తెలుగు భాష మాట్లాడలేని పరిస్థితుల్లో తెలుగు జాతిని మేలుకొల్పేందుకు, తెలుగు సాహిత్య వికాసానికి సురవరం ప్రతాపరెడ్డి ఎనలేని కృషి చేశారన్నారు. డాక్టర్ కృష్ణవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప రెడ్డి పేరు పెట్టడానికి కృషి చేసిన కమ్యూనిస్టు నేత సురవరం సుధాకర్ రెడ్డి, సిపిఐ ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావులకు, సహకరించిన ఎంఎల్ఎలందరికీ ట్రస్ట్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. డాక్టర్ కొండా లక్ష్మీకాంత రెడ్డి మాట్లాడుతూ.. తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప రెడ్డి పేరు పెట్టాలనే ప్రతిపాదన దశాబ్ధకాలంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో అది సాకారం కావడం హర్షణీయమన్నారు. కె.విరాహత్ అలీ మాట్లాడుతూ.. తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప రెడ్డి నామకరణం చేయడం ఒక వ్యక్తికి కాకుండా తెలుగు సాహిత్య రంగానికి, తెలుగు జర్నలిజానికి, యావత్ సమాజానికి దక్కిన గౌరవమని, తద్వారా తెలంగాణ ఖ్యాతి విశ్వవ్యాప్తమైందన్నారు. జె.చెన్నయ్య మాట్లాడుతూ.. చీకటిలో మగ్గుతున్న తెలుగు ప్రజల స్వాభిమాన ప్రతీకగా ప్రతాప రెడ్డి నిలిచారని, తెలుగు యూనివర్సిటికి ఆయన పేరు పెట్టడం ద్వారా తెలుగు సాహిత్య రంగానికి స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తారని పేర్కొన్నారు.

# మేడ్చల్ తాగు నీటి సమస్య పరిష్కారానికై చర్యలు తీసుకుంటానన్న కమిషనర్ బీజేపీ రాష్ట్ర నేతపాతూర



హైదరాబాద్ / మేజర్ న్యూస్ :గత నెల రోజులుగా సమయానికి మిషన్ భగీరథ నీళ్లు వదల కపోవడం, రోజుల తరబడి ప్రజలకు తాగు నీరు అందించలేక పోవడం కారణంగా మేడ్చల్ నగరంలో ప్రజలు తీవ్రమైన నీటి సమస్యను ఎదుర్కొంటున్నారని, బీజేపీ రాష్ట్ర నాయకులు, పాతూరి సుధాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. తాగు నీటి సమస్య పరిస్కారాని కై మంగళవారం పాతూరి సుధాకర్ రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షురాలు శైలజా హరినాథ్, కానుగంటి వంశీ వంజరి జల మండలి కమిషనర్ ని కలిసి నిలదీయడం జరిగిందన్నారు. వెంటనే మేడ్చల్ నగరానికి నీటి సమస్య పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికగా పనిచేయాలని డిమాండ్ చేయడం జరిగిందని. ఈ సమస్యపై కమిషనర్ మాట్లాడుతూ, కీసర బ్రహ్మోత్సవాలు, యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాల కారణంగా, మేడ్చల్ ప్రాంతానికి విడుదల చేయాల్సిన నీరు అక్కడికి మళ్ళించడం ద్వారా ఈ సమస్య ఏర్పడిందని, భగీరథ నీటి సప్లయ్ అధికారులను, జలమండలి అధికారులు సంప్రదిస్తున్నారని, రెండు మూడు రోజుల్లో నీటి సమస్య ఉండకుండా చూస్తామని కమిషనర్ హామీ ఇవ్వడం జరిగిం దనారు. భారతీయ జనతా పార్టీ తరపున మిషన్ భగీరథ నీళ్లు రాకముందు, మేడ్చల్ నగరానికి బర్మాజిగూడ నుండి నీటిని సప్లయ్ చేస్తున్న నీటి పైప్ లైన్ వ్యవస్థను పునరుద్దావించాలని ఈ సందర్భంగా కమిషనర్ విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. ఈ సూచనపై కమిషనర్ కూడా సానుకూలంగా స్పందించి ప్రత్యేక నిధులతో ఈ వ్యవస్థను పునరుద్ధరించి మేడ్చల్ నగరానికి శాశ్వతంగా నీటి సమస్య పరిష్కరించే విధంగా చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని పాతూరి వెల్లడించారు.

# నాలా విస్తరణలో బాధితులకు నష్ట పరిహారం ఇవ్వాలి: కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని బాలసరస్వతి నగర్ లో నాలా పనుల నిమిత్తం విస్తరణలో ఇళ్ల స్థలాలు పోతున్న బాధితులకు వెంటనే నష్ట పరిహారం అందచేయాలని స్థానిక కార్పొరే టర్ శ్రవణ్ కోరారు. సోమవారం డీసీ.జి.రాజు అధ్యక్షతన మల్కాజిగిరి సర్కిల్ కార్యాల యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ఆయన హజరై వివిధ సమస్యలను అధి కారులు దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..బాలసరస్వతీనగర్ లో చేపట్టిన నాలా పనుల కోసం పలువురు ఇళ్లు స్థలాలు కోల్పో యారని, వారికి నష్టపరిహారం శాంక్షన్ అయినప్పటికీ, ఎందుకు ఇవ్వట్లేదని ప్రశ్నించారు. మల్కాజిగిరి లోని పలువురు మాజీ సైనికు లకు ఆస్తి పన్ను మినహాయింపు రావడం లేదని కారణ మేమిటో తెలపాలని అడిగారు. అదే విధంగా భ్రమరాంబికా న గర్ లో సీసీ రోడ్డు, డ్రైనేజీ మరమ్మత్తు పై ఇచ్చిన ప్రతి పాదనలు వెంటనే మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ పనికి జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలాంబర్తి నుండి తీసుకున్న ఎండార్స్మెంట్ కాపీని, జోనల్ కమీషనర్ కి అందచేశానని కార్పొరేటర్ శ్రవణ్ తెలిపారు.

# ఎస్సీ ఎస్టీ మహిళలు సమాజంలో తిరగవద్దా?

- న్యాయం జరగకపోతే అంబేద్కర్ విగ్రహం వద్ద నిరాహార దీక్ష చేస్తా
- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై డీసీపీ కి కార్పొరేటర్ సుజాతా నాయక్ ఫిర్యాదు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ పై ఎల్బీనగర్ ఎమ్మెల్యే డి సుధీర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు ఉదయం ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ రెడ్డి కి కాంగ్రెస్ నాయకులతో కలిసి సుజాత నాయక్ ఫిర్యాదు చేయడం జరిగింది. ఒక గిరిజన మహిళ వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ తీవ్ర పదజాలంతో దూషించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై కేసు నమోదు చేసి అరెస్టు చేయడంలో జాప్యం చేయడంపై డీసీపీ ని ప్రశ్నించారు. వెంటనే అరెస్టు చేయాలని... లేదంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సుజాత నాయక్ మాట్లాడుతూ.. మాలాంటి ఎస్సీ ఎస్టీ మహిళలు సమాజంలో తిరుగవద్దా, రాజకీయాల్లోకి వస్తే ఇలా అవమానంతో హేళన చేస్తారా ? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆయన చేసిన వ్యాఖ్యలు, నన్ను నా కుటుంబాన్ని మానసిక వేదనకు గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన మహిళనైన నన్ను ఇంత అవమానంగా మాట్లాడడంపై వెంటనే ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసే అరెస్టు చేయకపోతే ఎల్బీనగర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరాహార దీక్ష దిగుతానని సుజాత నాయక్ హెచ్చరించారు. నా జోలికి వస్తే చెప్పుతో కొడతా అంటూ వ్యాఖ్యానించారు.

# అసెంబ్లీలో బీసీ బిల్లుకు ఆమోదం లభించడం హర్షనీయం

**సీఎం రేవంత్ రెడ్డికి బీసీలు : ఋణపడి ఉంటారు : వినోద్ యాదవ్**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ :అసెంబ్లీలో బీసీ బిల్లుకు ఆమోదం లభించడం హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఏకకాలంలో బీసీ కులగణనను చేపట్టి, బీసీ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీలో ఆమోద ముద్ర పడటంతో సీఎం రేవంత్ రెడ్డి బీసీల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. మంగళవారం ఆయన మౌలాలి లో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం శాసన సభలో పలు కీలక బిల్లులను ప్రవేశ పెట్టిందన్నారు. బీసీలకు విద్య, ఉద్యో గాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఒక బిల్లు, ఎస్సీ వర్గీకరణ, దేవాదాయ చట్ట సవరణపై బిల్లులను ప్రవేశ పెట్టడం హర్షనీ యమన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లును మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ వర్గీకరణ బిల్లు ను మంత్రి దామోదర రాజనర్సింహ, దేవాదా య చట్ట సవరణ బిల్లును మంత్రి కొండా సురే ఖ సభలో ప్రవేశ పెట్టడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధ తకు నిదర్శనమన్నారు. అసెంబ్లీ ఆమోదం పొందిన బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్రం 9వ షెడ్యూల్ లో చేర్చి, పార్లమెంట్ లో బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదించాలన్నారు. అప్పుడే బిజెపికి బీసీల పట్ల ఉన్న చిత్తశుద్ధి రుజువు అవుతుందన్నారు. కాగా ఈ బిల్లులకు సభ లో ఆమోదం లభించడం పట్ల బీసీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయని తెలిపారు.అదే విధంగా నిరుద్యోగులకు రాజీవ్ యువ వికా సం పథకం ద్వారా రూ 3 లక్షలు అందజేయ నుండటంతో నిరుద్యోగ యువత సంతోషం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వరుసగా అన్ని హామీ లను అమలు చేస్తుండటంతో నేటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను, కేసీఆర్ నాయకత్వంలో గత 10 ఏళ్ళ బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనను బేరీజు వేసుకున్న ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పని తీరు పట్ల ఎంతో సంతృప్తిని, సంతోషా న్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. సమైక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో మిగులు బడ్జెట్ తో, కేసీఆర్ కు తెలంగాణను అప్పగిస్తే, గత 10 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభు త్వం రాష్ట్ర ఖజనాను పూర్తిగా ఖాళీ చేసి, అప్పుల ఉబిలో కూరుకు పోయేలా చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తాను ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారెంటీ పథకాలను విజయ వంతంగా అమలు చేస్తున్నారని కొనియాడా రు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి అండగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నా రని, ఈ సందర్భంగా రేవంత్ రెడ్డికి వినోద్ యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# పురానాపుల్ లో లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్

**ప్రారంభించిన కార్పొరేటర్ సున్నం రాజమోహన్**



చార్మినార్, మేజర్ న్యూస్: హైదరాబాద్ పాతబస్తీలోని పురానాపుల్ డివిజన్ లో లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ జరిగింది. సోమవారంనాడు చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫెకర్ అలీ పర్యవేక్షణలో సాగిన ఈ కార్యక్రమాన్ని పురానాపుల్ డివిజన్ కార్పొరేటర్ సున్నం రాజమోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ ను ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు అభిషేక్ రాజ్ సక్సేనా, ఎంఐఎం యాక్టీవ్ మెంబర్ అహ్మద్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.వి.ఎస్.కె.ద్వారా పాఠశాల విద్యార్థులకు ఉచితంగా కళ్ళ అద్దాల పంపిణీ

## –జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃవిద్యార్థుల్లో కంటి చూపు లోపాలను ముందుగా గుర్తించి మెరుగైన చికిత్సలు అందేలా ప్రభుత్వం ఉచిత కంటి పరీక్షలు చేస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి  తెలిపారు. సోమవారం మెహిదీపట్నంలోని సఫ్దరియా బాలికల పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆర్.బి.ఎస్.కె. కార్యక్రమంకింద దృష్టిలోపం ఉన్న పిల్లలకు ఉచితంగా కళ్ళ అద్దాల  పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని,లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకుని చదవాలని,విద్యార్థులు మొబైల్ టాబ్,కంప్యూటర్,టి.వి.వంటి ఏలక్ట్రానిక్ ఐటమ్స్‌పై ఏక్కువ సమయం కేటాయించడంతో విద్యార్థుల్లో కంటి సమస్యలు ఏక్కువ అవుతున్నాయని,వాటి నివారణకు హైదరాబాద్ జిల్లాలో మొదటి దశలో గత ఏప్రిల్,2024లో రెసిడెన్షియల్ హాస్టల్స్‌లో విద్యార్థులకు కంటి పరీక్షలను నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలోని 695 పాఠశాలల్లో 71,309 విద్యార్థులకు కంటి పరీక్షలను నిర్వహించగా,అందులో 8849 మందికి వక్రీభవన లోపాలతో ఉన్నట్లు గుర్తించామని,అందుకోసం 15రోజులపాటు పునః పరీక్షను ఐదు ప్రధాన ఆసుపత్రుల్లో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. వెంకటి,డి.ఈ.ఓ. ఆర్. రోహిణి,డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా. సాయిబాబా,డా. మురళీధర్,డి.ఐ.ఓ.డా. శ్రీధర్,డి.ఎం.ఓ. రాములు,కార్పొరేటర్ సర్ఫరాజ్ అహ్మద్,పాఠశాల కరస్పాండెంట్ అలీ మీర్జా,హెచ్.ఎం. బేబి జైనబ్,మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీస్ శాఖకు మాయనిమచ్చలా నిలిచిన పెబ్బేరు ఎస్సై

## - పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలి

## - బీసీ పొలిటికల్ జేఏసీ ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నేరస్థులకు అండగా ఉంటూ, అరచకాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిన పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలంగాణ పోలీస్ శాఖకు మాయని మచ్చ అని, అతనిని  వెంటనే సస్పెండ్ చేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి ఖాకీ డ్రస్ వేసుకొని క్రిమినల్ పనులు చేస్తున్నాడని, దొంగల ముఠాను ఏర్పాటు చేసుకొని దొంగతనాలు చేయించి అందులో వాటాలు తీసుకుంటున్నారని ఆరోపణలు చేశారు.

ఓ చోరీ కేసులో రికవరీ చేసిన బంగారాన్ని కోర్టులో డిపాజిట్ చేయకుండా బాధితులకు ఫోన్ పే ద్వారా డబ్బులు చెల్లించాడని చెప్పారు.కోర్టులో  అన్నీ డిపాజిట్ చేయము.. కొన్నే చేస్తాము అని బాధితులను బెదిరించి వారి వద్ద నుంచి డబ్బులు తీసుకుంటున్నాడని, దీనికి సంబంధించి కాల్ రికార్డింగ్స్ కూడా ఉన్నాయన్నారు.అదేవిధంగా నిందితుల నుంచి బాధితుల నుంచి ఇలా రెండు వైపుల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు మా దగ్గర అన్ని ఆధారాలు ఉన్నట్లు వెల్లడించారు.ఇలాంటి ఘటనల దృష్ట్యా తెలంగాణ డీజీపీ గారికి  పెబ్బేరు ఎస్సై అరాచకాలు, అక్రమాలపై విచారణ జరిపి  చర్యలు తీసుకోవాలని ఈ నెల 12 న  ఫిర్యాదు చేశామన్నారు.అయితే 13వ తేదీన పెబ్బేరులో ప్రజా సమస్యల కోసం మార్నింగ్ వార్నింగ్ నిర్వహించిన సమయంలో కొందరు ప్లాట్లు కొన్న బీసీ బాధితులు తన దగ్గరికి వచ్చారకు వచ్చినట్లు చెప్పారు.  సర్వే నం. 455, 456 లలో ప్రస్తుతం భూమే లేని కొందరు వ్యక్తులు ప్లాట్లు కొన్న బాధితులను ఇబ్బందులకు గురి చేసి వారి ప్లాట్ల రాళ్లను తొలగించారని, ఈవిషయంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోలేదని అన్నారు. తమకు చెప్పగా, అక్కడికి వెళ్లి చూశామని,. దాన్ని ఆసరాగా తీసుకొని అక్రమార్కులతో  పెబ్బేరు ఎస్సై కుమ్మక్కై బాధితుల మీద, తనమీద, తన అనుచరుల మీద మొత్తం 11 మంది మీద ఎఫ్ ఐ ఆర్ పెట్టి క్రిమినల్ కేసులు నమోదు చేశారన్నారు.సివిల్ మ్యాటర్లో ఎస్సై ఎలా కలుగజేసుకుంటారని, డాక్యుమెంట్లు ట్యాంపరింగ్ చేశారని ఎస్సై అంటున్నారు .  ఏది నిజమో రెవెన్యూ అధికారులు తేల్చాలి కానీ డిసైడ్ చేయడానికి నువ్వెవరు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.పొద్దున ఫిర్యాదు ఇస్తే సాయంత్రం ఎఫ్ ఐ ఆర్ చేసిన ఎస్సై,  పెబ్బేరు మార్కెట్ యార్డులో గోదాంలు కాలిపోయి సంవత్సరమైనా దొంగలను పట్టుకోని మీరు ఈ కేసులో ఎందుకు అంత అత్యుత్సాహం చూపిస్తున్నారని ప్రశ్నించారు. తన అక్రమాలను ప్రశ్నిస్తే .. ఉన్నతాధికారులకు ముడుపులు ఇవ్వాలని చెబుతుంటాడని తమ దృష్టికి వచ్చిందన్నారు.డీజీపీ గారికి  ఫిర్యాదు చేసి వారమైనా క పెబ్బేరు ఎస్సైపై చర్యలు లేవని అన్నారు.ఎవరైనా అధికారుల , చిరు ఉద్యోగుల మీద చిన్న ఆరోపణలు వస్తే చాలు సస్పెండ్ చేసే ఉన్నతాధికారులు ఈయనను ఎందుకు ఉపేక్షిస్తున్నారని ప్రశ్నించారు.  డీజీపీ కలుగజేసుకొని వెంటనే ఆయనను సస్పెండ్ చేసి, అదేవిధంగా ఆయన ఏర్పరుచుకున్న దొంగల ముఠా చరిత్రను కూడా బయటికి తీయాలని కోరారు.ఎస్సై హరిప్రసాద్ రెడ్డి గతంలో గద్వాలలో కూడా రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన  ఓ కేసులో  సస్పెండ్ అయ్యాడని, ఇప్పుడు కూడా  మళ్లీ అదే పనులు చేస్తున్నాడన్నారు.

ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షులు దేవర శివ, బాధితులు  ఎల్లయ్య, శ్రీశైలం యాదవ్, రాజ గౌడ్, విష్ణు వర్ధన్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీదేవి థియేటర్ నుండి అమీన్‌పూర్ రోడ్డు  విస్తరణకు శ్రీకారం

## రోడ్డుకు ఇరువైపులా ఉన్న నిర్మాణాలు తొలగింపు





చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ సర్కిల్ పరిధిలో ప్రజలకు సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ పి. మోహన్ రెడ్డి తెలిపారు. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్  ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ మేరకు చందానగర్ సర్కిల్ నుండి  శ్రీదేవి థియేటర్ అమీన్‌పూర్ లింక్ రోడ్ వరకు కొత్త ఫ్లై ఓవర్ నిర్మాణం కోసం ప్రతిపాదించిన 150 అడుగుల రోడ్డు విస్తరణకోసం రోడ్డుకు ఇరు వైపులా ఉన్న నిర్మాణాలను సర్కిల్ డిప్యూటీ కమిషనర్ పి.మోహన్ రెడ్డి సమక్షంలో  అధికారులు కూల్చివేతలు చేపట్టారు.

# సిఐ రాజేష్‌ను అభినందించిన పిడికిటి గోపాల్ చౌదరి



కూకట్ పల్లి, మేజర్ న్యూస్‌బీ విధి నిర్వహణలో శక్తివంచన లేకుండా కృషి చేస్తున్న పోలీసు అధికారులు సమాజానికి వినలేని సేవలందిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ పిడికిటి గోపాల్ చౌదరి అన్నారు. నూతనంగా కూకట్ పల్లి సిఐ గ బాధ్యతలు చేపట్టిన రాజేష్ ను కలిసి అ భి న ం ద ి ం చా ర ు . సమర్థవంతమైన అధికారి అయిన రాజేష్ ను కూకట్ పల్లి  ఇన్స్పెక్టర్ గా నియమించినందుకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ సింగ్ మహంతి ఈ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. సమాజంలో ప్రజలకు సేవలు అందించడానికి పోలీసులు చేరిన అధికారులు నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేసే అధికారులు ఒకరైన కూకట్ పల్లి సీఐ రాజేష్ లాంటి అధికారి ప్రజలకు విశేషంగా సేవలు అదిస్తున్నారని  కొనియాడారు.

# విద్యార్థులకు కళాశాల దశ ఎంతో సహాయపడుతోంది  : చలనచిత్ర నిర్మాత సాహు గారపాటి

## విఎన్ఆర్ విజేఈటీలో సిన్టిలేషన్ 25 ప్రారంభం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : విద్యార్థులకు తమలోని కళలను మెరుగుపరచుకోవడానికి ఎన్నో జీవితానుభవాలను అందించే కళాశాల దశ ఎంతో సహాయపడుతోందని, దాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకుసాగాలని చలనచిత్ర నిర్మాత సాహు గారపాటి సూచించారు. సోమవారం ప్రగతినగర్లోని విఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రాంగణంలో సిన్టిలేషన్జ్ '25 పేరిట రెండు రోజుల పాటు జరగనున్న వార్షిక సాంకృతికోత్సవం ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ప్రముఖ తెలుగు చలనచిత్ర నిర్మాత సాహు గారపాటి, గౌరవ అతిథిగా తెలుగు చలనచిత్ర నృత్యదర్శకురాలు ఆనీ మాస్టర్ పాల్గొన్నారు.  భగవంత్ కేసరి, లైలా, మజిలీ వంటి తెలుగు చలనచిత్రాల నిర్మాత, కళాశాల పూర్వవిద్యార్థి కూడా అయిన ముఖ్య అతిథి సాహు గారపాటి మాట్లాడుతూ కళాశాలలో ఈ సన్నాహాలు చూస్తుంటే సుమారు పాతికేళ్ళ క్రితం



ఇదే కళాశాలలో తాము విద్యార్థులుగా నిర్వహించిన ఫెస్ట్ గుర్తుకువస్తుందని, అప్పటి అధ్యాపకులు కొంత మంది ఇప్పటికీ ఉండి అన్నీ నిర్వాహణ కార్యక్రమాలు చూసుకుంటూంటే ఆశ్చర్యము, ఆనందము కలుగుతున్నా యన్నారు. గౌరవ అతిథి ఆనీ మాస్టర్ మాట్లాడుతూ తన నేపథ్యం హైదరాబాద్లోనే మొదలైందని, 450కి పైగా పాటలకు నృత్యాలు సమకూర్చానని, ప్రయత్నమైనా చేయకుంటే గెలుపు దరి చేరదని చెబుతూ పాఠ్యేతర రంగాల్లో ఆసక్తి ఉన్నవారు ఓటమికి భయపడకుండా కృషి చేయాలని చెబుతూ తాను కూడా ఒక గురువునే కనుక విద్యార్థులు గురువులను గౌరవిస్తూ క్రమశిక్షణను అలవరచుకోవటం ముఖ్యమని సలహా ఇచ్చారు.  ప్రధానాధ్యాపకులు ఆచార్య డా.సి.డి నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిత్వ వికాసానికై కృషి చేయాలని, తమకు మక్కువ ఉన్న రంగాన్ని లక్ష్యంగా ఎంచుకొని ముందుకు సాగాలని సూచించారు. సంచాలకులు ఆచార్య డా. చెన్నకేశవరావు ప్రసంగిస్తూ విద్యార్థి దశలో విద్యతో పాటు పాఠ్యేతరాంశాలు కూడా ఎంతో ముఖ్యమైనవని, ఆయా రంగాల్లో ఆసక్తిని పెంపొందించుకోవడంలో కళాశాలలోని సాంస్కృతిక కూటములు ఎంతో సహాయపడుతున్నాయని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల



పరిచయాలు పెంచుకోవడానికి ఉపయోగపడతాయి అన్నారు. విద్యార్థి పురోగతి డీన్ ఆచార్య డా. వై. పద్మశాయి మాట్లాడుతూ కళాశాలలో ఉన్న వివిధ సాంస్కృతిక కూటములు, వాటిలో విద్యార్థుల పాత్రను వివరించారు. సిన్టిలేషన్జ్ '25 పేరిట సాంస్కృతికోత్సవాన్ని నిర్వహించడానికి సహాయపడుతున్న అధ్యాపక, విద్యార్థుల సమన్వయకర్తలను అభినందించారు. ఈ సందర్భంగా కళాశాలలోని వివిధ విద్యార్థి కూటములు నిర్వహించిన కార్యక్రమాలు, పాల్గొన్న పోటీల వివరాలతో వార్షిక నివేదికను విద్యార్థి పురోగతి డీన్ సభకు సమర్పించారు.  ఈ ప్రారంభోత్సవ వేడుకలో కళాశాలలోని నృత్య తరంగ్ విద్యార్థి కూటమి సభ్యులు శాస్త్రీయ నృత్యప్రదర్శనతో ఆహూతులకు స్వాగతం పలికారు. ఈ సాంకృతికోత్సవంలో భాగంగా సంగీతం, నృత్యం, సాహిత్యం, భాష, ఫిల్మ్మేకింగ్ వంటి వివిధ కళారీతులలో ఆయా విద్యార్థి కూటములు పోటీలను నిర్వహించాయి.

# జాబ్ క్యాలెండర్ అమలు ఎప్పుడు..?

**- టీజీపీఎస్సీ జాబ్ క్యాలెండర్ ను పూర్తి స్థాయిలో అమలు చేసి, నిరుద్యోగులకు న్యాయం చేయాలి : ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్ - వినతికి ఛైర్మన్ నిరాకరణ**





హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: జాబ్ క్యాలెండర్ ను పూర్తి స్థాయిలో అమలు చేయకుండా తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ),రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ నిరుద్యోగులను మోసం చేయడాన్ని, అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సమితి తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర తెలిపారు. జాబ్ క్యాలెండర్ ను పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నాంపల్లి లోని టీజీపీఎస్సీ కార్యాలయంలో ఛైర్మన్ బుర్రా వెంకటేశంకు మంగళవారం వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన ఏఐవైఎఫ్ నేతలను లోపలికి అనుమతించలేదు, పోలీసులతో వాగ్వాదం జరగగా,చివరకు ఇన్వార్డ్ లో ఇవ్వడం జరుగింది.

ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లక్కంటి శ్రీకాంత్ మాట్లాడుతూ,రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ రూపంలో ఒక అభయాన్ని ఇచ్చిందన్నారు. కానీ, ఆచరణలో రకరకాల కారణాలతో జాబ్ క్యాలెండర్ అమలును కాలయాపన ద్వారా నిర్లక్ష్యం చేస్తోందన్నారు.

నిండు అసెంబ్లీలో గత ఏడాది ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ను అమలు చేయలేదని, పరీక్షలు నిర్వహించలేదన్నారు. ల్యాబ్ టెక్నీషియన్లు- సెప్టెంబర్ 2024, ట్రాన్స్ కో, జెన్కో ఉద్యోగాలు అక్టోబర్- 2024, గెజిటెడ్ క్యాటగిరి ఇంజనీరింగ్ సర్వీసెస్ అక్టోబర్-2024, ఫారెస్ట్ ఆఫీసర్స్ అక్టోబర్ 2024 ,గెజిటెడ్ స్కేల్ అదర్ సర్వీసెస్ జనవరి - 2025, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ ఫిబ్రవరి- 2025, ఎస్సై, కానిస్టేబుల్స్ పరీక్షలు నిర్వహణ చేయలేదన్నారు.ఒకవైపు ఎస్సీ వర్గీకరణ, మరో వైపు బీసీ రిజర్వేషన్ల పెంపు ఈ రెండింటిని కారణంగా చూపడం అసలు సరైంది కాదన్నారు. వాస్తవానికి టీజీపీఎస్సీకి ఇవి రెండూ కూడా అసలు అడ్డు కానే కావని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. జాబ్ నోటిఫికేషన్లు వేసే అధికారం టిజీపీఎస్సి కి ఉన్నదని, పరీక్షలను నిర్వహించే అధికారం కూడా టిజీపీఎస్సిదే అన్నారు. ఈ రెండు ఉన్నప్పటికీ కూడా జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లను వేయడాన్ని టీజీపీఎస్సీ ఆలస్యం చేస్తున్నదని వారు విమర్శించారు. కొత్తగా వేసే నోటిఫికేషన్ లలో ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు ఈ రెండు అంశాలను పేర్కొంటూ కూడా నోటిఫికేషన్లు ఇచ్చే అధికారం టీజీపీఎస్సీకి ఉన్నా, తుది ఫలితాలు మాత్రం,ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లకు, బీసీ రిజర్వేషన్ల పెంపుకు లోబడి మాత్రమే విడుదల చేయాల్సి ఉంటుందన్నారు. ఇదే విషయాన్ని లీగల్ గా కోర్టు కూడా సమర్థిస్తుందన్నారు. అవకాశాలు ఉన్నప్పటికీ ప్రభుత్వం టీజీపీఎస్సీ ఉద్యోగ ప్రకటనలపై జాబ్ కేలండర్ ప్రకారం ఏ ఒక్క ప్రకటన ఇవ్వకుండా కాలయాపన చేయడం సరైంది కాదన్నారు. ఒకవైపు పోటీ పరీక్షల కోసం రాష్ట్రంలో ని అన్ని జిల్లాల లక్షలాది మంది నిరుద్యోగులు హైదరాబాద్ కు తరలివచ్చి కోచింగ్ కోసం ఎదురుచూస్తున్నా, టిజీపీఎస్సి స్పష్టమైన వైఖరి కనబర్చడం లేదన్నా రు. మరోవైపు ఉన్నతమైన ఉద్యోగాలను సాధించేందుకు ప్రభుత్వ ఉద్యోగులు సెలవులు పెట్టుకొని కొత్త నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగుల కోసం కనీసం జాబు క్యాలెండర్ ప్రకారం ఏ తేదీన ఏ నోటిఫికేషన్ ఇస్తారో అనే విషయాన్ని ప్రభుత్వం టీజీపీఎస్సీ ఏది కూడా ప్రకటించడం లేదని ఆరోపించారు. ఎంతో ఆశతో ఎదురుచూసే నిరుద్యోగులకు ప్రభుత్వం టీజీపీఎస్సీ ఇచ్చిన జాబ్ క్యాలెండర్ ప్రకారం తప్పకుండా నోటిఫికేషన్ వివరాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇదే కాకుండా నోటిఫికేషన్ల ప్రకటన చేయాలని, వెంటనే ఎలాంటి ఆలస్యం లేకుండా నోటిఫికేషన్లను సైతం జారీ చేయాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్లపై టిజీపీఎస్సి,రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరుద్యోగు లను సమీకరించి ఉద్యమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. టిజీపీఎస్సి సమస్యల వినతికి ప్రాధాన్యత ఇవ్వాలని గత ప్రభుత్వపు అప్రజాస్వామిక పోకడలను అనుసరించొద్దని ,ఆంక్షలతో ప్రశ్నించే గొంతులను అణచివేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.సత్య ప్రసాద్, ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆర్. బాలక్రిష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, కార్యవర్గ సభ్యులు మాజీద్ అలీ ఖాన్, కళ్యాణ్, వంశి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బిసిల రిజర్వేషన్ బిల్లు శాసనసభలో ఆమోదం పొందడం హర్షనీయం

**అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును రాష్ట్ర శాసనసభ ఆమోదించడం పట్ల అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐ.ఎన్,టి.యు.సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తీసుకువచ్చిన బిసి రిజర్వేషన్ బిల్లు దేశానికే ఆదర్శమన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం, అభ్యున్నతి కోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు బిసి రిజర్వేషన్ బిల్లు ఒక నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. 'జనాభాలో బిసిలు ఎంత శాతమో అధికారంలో అంత భాగం' అనే కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్‌గాంధీ ఆశయానికి అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో చర్యలు చేపట్టారని తెలిపారు. అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర ఇంటింటి కులగణన సర్వేను ( విద్యా, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, రాజకీయ) చేపట్టిందని, ఈ సర్వే లెక్కల ఆధారంగా బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను పెంచాలని ప్రభుత్వం నిర్ణయించి బిసి రిజర్వేషన్ బిల్లును తీసుకురావడాన్ని అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం స్వాగతిస్తుందన్నారు బిసి రిజర్వేషన్ల అమలుకు సహకరించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రధానమంత్రి నరేంద్రమోదీకి సోమవారం లేఖ రాయడం, శాసనసభలో ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెస్, బిజెపి, ఎంఐఎం, సిపిఐ నాయకుల బృందంతో కలిసేందుకు తమకు అపాయింట్‌మెంట్ ఇవ్వాలని సిఎం తన లేఖలో ప్రధానికి విజ్ఞప్తి చేయడం బిసి రిజర్వేషన్ల పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. విద్యా సంస్థలలోని సీట్లలో, ఉద్యోగ నియామకాల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను పెంచేందుకు, అలాగే రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్‌ను పెంచడం వల్ల ఈ వర్గాల ప్రజల అభ్యున్నతి త్వరితగతిన సాధ్యమౌతుందన్నారు. శాసనసభాపక్ష నాయకునిగా తాను బిసి రిజర్వేషన్ల సాధనకు నాయకత్వం వహిస్తానని, బిసి రిజర్వేషన్లను సాధించే వరకు విశ్రమించబోనని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రకటించడం ఆయన పరిపాలనా దక్షతను తెలియజేస్తుందన్నారు. బిసి బిల్లును ఆమోదించడం ద్వారా బిసిలకు రిజర్వేషన్లు కల్పించేలా రాజ్యాంగ సవరణ జరగాలని, రాజకీయాలు, సిద్ధాంతాలు, జెండాలు, ఏజెండాలకు అతీతంగా తెలంగాణ సమాజం బలహీనవర్గాలకు రిజర్వేషన్ల విషయంలో ఏకాభిప్రాయంతో ఉన్నదనే సందేశాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బిసి రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతామని ఎన్నికల సందర్భంగా 'కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్'కు తాము కట్టుబడి ఉన్నామని బిసి రిజర్వేషన్ బిల్లును తీసుకురావడం ద్వారా రేవంత్‌రెడ్డి రుజువు చేశారన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై కులగణన చేసిన మొదటి రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్రం కావడం గర్వకారణమన్నారు. నాలుగు ఎంఎల్‌సి స్థానాలలో రెండు బిసిలకు, ఒకటి ఎస్‌సికి, మరోకటి ఎస్‌టికి కాంగ్రెస్ పార్టీ ఇవ్వడం ద్వారా ఈ వర్గాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేశారని గుంజ శ్రీనివాస్ ప్రశంసించారు. బిల్లు రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందేందుకు మద్దతు ఇచ్చిన బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ, ఎంఐఎం తదితర అన్ని రాజకీయ పార్టీలకు గుంజ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# పార్కిన్సన్స్...

**- కారణాలు లక్షణాలు-చికిత్స విధానాలు నివారణ చర్యలు,**
**- యశోద హాస్పిటల్స్ డాక్టర్, రాజశేఖర్ రెడ్డి.జి**
**- (ఎండి)డి ఎం(న్యూరాలజీ) కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్**



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): శరీరంలో మెదడు చాలా కీలకం, మెదడులో ఏ చిన్న సమస్య వచ్చినా తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదురువుతాయి. అయితే మన మెదడు వయసు పెరిగే కొద్దీ దెబ్బతింటుంది. దీనివల్ల జ్ఞాపకశక్తి, ఆలోచనా సామర్థ్యం తగ్గుతుంది. ఇలాంటి సమస్యలే పార్కిన్సన్స్ వ్యాధులకు దారితీస్తాయి. పార్కిన్సన్ అనేది మెదడుకు సంబంధించిన డిజార్డర్. మెదడులో ఏదైతే డొపమైన్ అనే మనిషిని నడిపేందుకు సహాయం చేసే హార్మోన్ మోతాదు తక్కువ కావడం వల్ల ఈ వ్యాధి వస్తుంది. అని యశోద హాస్పిటల్స్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి జి తెలిపారు.ముఖ్యంగా డొపమైన్, ఎపినెఫ్రిన్ వంటి హార్మోన్లు నాడీ కణాల మధ్య సమాచారం ప్రసారం కావటానికి తోడ్పడతాయి. సామాన్యంగా ఈ సమస్య పెద్దవయస్సు (50-60 ఏళ్లు) గల వారిలో వస్తుంది. పార్కిన్సన్స్ సమస్య స్త్రీల కంటే పురుషుల్లో ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది. కుటుంబంలో ఎవరైనా పార్కిన్సన్స్ బాధితులుంటే వంశపారంపరంగా ఇతరులకు కూడా చిన్న వయసులోనే ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉంటుంది.

పార్కిన్సన్స్ వ్యాధికి గల కారణాలు..ఒత్తిడితో కూడిన జీవనశైలి, వయస్సు పై బడటం ,వంశపారంపర్యం, మెదడుకు దెబ్బ తగలడం, మెదడు ఇన్ఫెక్షన్లకు గురికావడం, ప్రమాదవశాత్తు తలకు గాయాలు కావడం, రోడ్డు ట్రాఫిక్ ప్రమాదాలకు గురై మెదడుకు రక్త ప్రవాహం తగ్గడం, అల్కహాల్ వంటి ఇతర దురలవాట్ల వల్ల కూడా పార్కిన్సన్స్ వ్యాధి రావొచ్చు.

పార్కిన్సన్స్ యొక్క లక్షణాలు: వణుకు,మాట తడబడడం, మనిషి నడక తగ్గిపోవడం,మనిషి వంగి నెమ్మదిగా నడవడం,ఒక వైపు చేయి వణకడం, తినడం కష్టమవ్వడం, మింగడంలో ఇబ్బంది,వాసన కోల్పోవడం,కదలికలు నెమ్మదించడం, కండరాలు బిగుసుకోవడం, ఒకరి సహాయంతో నడవడం, కొన్ని సార్లు చేయి, కాళ్లు కూడా స్టిప్ అయిపోయి నడవడం కష్టం అవుతుంది. మూత్ర సంబంధమైన సమస్యలు ,మలబద్ధకం రక్తపోటులో హెచ్చుతగ్గులతో పాటుగా ఏమీ చేయలేకపోతున్నామనే నిస్పృహ తో డిప్రెషన్, నిద్రలేమి వంటి సమస్యలు సైతం వచ్చే అవకాశం ఉంటుంది.పార్కిన్సన్స్ వ్యాధి నిర్ధారణ : పేషంట్ గత చరిత్ర, 18 ఎఫ్ ఫ్లురోడోపా, పిఈటి టెస్ట్,శారీరక పరీక్షలు చేసిన తరువాత ఈ వ్యాధిని నిర్ధారించడం జరుగుతుంది. ఇమేజింగ్ సిటీ, ఎంఆర్ఐ, టెస్ట్ లని ఉపయోగించి కుడా మెదడు లో ఏమైనా గడ్డలు ఉన్నాయా, సాధారణ ఒత్తిడి హైడ్రోసెఫాలస్ లేదా వాస్కులర్ పార్కిన్సోనిజం వంటి మెదడు సంబంధ సమస్యలను ముందుగా గుర్తించడం వల్ల కూడా ఈ సమస్యను నిర్ధారించవచ్చు.

పార్కిన్సన్స్ చికిత్స విధానం: పార్కిన్సన్ వ్యాధి ని ప్రథమ దశలో గుర్తించి చికిత్స తీసుకుంటే జీవితం జీవన నాణ్యత మెరుగుపరుచుకుని ఎలాంటి ప్రమాదం లేకుండా నివారించుకోవచ్చు. పార్కిన్సన్స్ సమస్యకు మందుల ద్వారా చికిత్స, సర్జరీ అనే ఎంపికలు ఉంటాయి. ముఖ్యంగా మెదడులో డొపమైన్ అనే రసాయనం తగ్గడం వల్ల ఈ వ్యాధి వస్తుంది. కావున దీనికి సంబంధించిన మందులను టాబ్లెట్‌ల రూపంలో బయట నుంచి తీసుకోవడం వల్ల నడక కొద్ది వరకు మెరుగుపడే అవకాశం ఉంటుంది. పార్కిన్సన్స్ సమస్యకు సర్జరీ ఎంపిక కూడా సరైనదిగా చెప్పవచ్చు. ఇందులో మెదడు లో ఎలక్ట్రోలైట్ ఇంప్లాట్ చేయడం వల్ల డొపమైన్ రసాయనం తయారవుతుంది.దాని వల్ల మందుల అవసరం లేకుండానే వ్యాధి తీవ్రత తగ్గించుకునే అవకాశం ఉంటుంది. మెదడుకు ప్రేరణ కలిగించడం కూడా పార్కిన్సన్స్ కు సరికొత్త చికిత్స విధానాల్లో ఒకటి. పేస్ మేకర్ లాంటి పరికరం శరీరానికి అమర్చడం వల్ల మెదడు ప్రేరణ పొందుతుంది. పార్కిన్సన్ వ్యాధికి గురైన పేషంట్ లకు ఈ చికిత్స విధానం వల్ల మంచి ప్రయోజనం చేకూరుతుంది

## తాత్వికత భూమికగా 'మంటలస్నానం'రాసిన మౌనశ్రీ...!

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః ప్రముఖ కవి , టెలివిజన్ ,సినిమా గీత రచయిత మౌనశ్రీ మల్లిక్ రచించిన 'మంటల స్నానం'కవితాసంపుటిని రవీంద్రభారతిలో ఆవిష్కరించారు. సినీగీత రచయిత సుద్దాల అశోక్‌తేజా, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వీసీ ఆచార్య ఎన్‌గోపీ(ఆవిష్కర్తత)పాల్గొన్నారు. సినిమారంగంలో మౌనశ్రీప్రస్థానం గొప్పగా కొనసాగుతుందని సుద్దాల అభినందించారు.మౌనశ్రీకవిత్వంలో తాత్వికత తొంగి చూస్తుందని డా.ఎన్.గోపీ పేర్కొన్నారు.కవి చిరునవ్వే మనల్ని మంత్రముగ్ధుల్ని చేస్తుందని అన్నారు.కవయిత్రి నెల్లుట్ల రమాదేవి మాట్లాడుతూ మానవీయకోణంలో మానవజీవన చిత్రణను కవి అద్భుతంగా ఆవిష్కరించారు. కవితావిమర్శకుడు దాస్యం సేనాధిపతి మౌనశ్రీ కవిత్వం, వ్యక్తిత్వం గొప్పదన్నారు. అగ్నితత్త్వం కవిత్వంలో ఉందని మామిడి హరికృష్ణ పేర్కొన్నారు. మనుసుల అంతరంగాల్లోని ఘర్షణే తన కవిత్వానికి బీజమని మౌనశ్రీ పేర్కొన్నారు.